డబుల్ బెడ్ రూం ఇళ్లల్లో మౌళిక వసతుల కల్పన

# పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



16లో...


కరీంనగర్ వార్త

శనివారం 10, డిసెంబర్ 2022

16 పేజీలు


నూతన మండలాల

# రగడ

జిల్లాలో రెండు నూతన మండలాలు ఏర్పాటు

సిఎం కేసీఆర్ బహిరంగ సభలో బండలింగాపూర్ మండలానికి హామీ

జిల్లాలో మరో మూడు నూతన మండలాలు ఏర్పాటు చేయాలనిధర్నా, రాస్తారోకో, నిరసనలు

జగ్గాసాగర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు దగ్ధం



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు తెంలంగాణ రాష్ట్రంలో 10 జిల్లాలను 33 జిల్లాలుగా చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే గ్రామాల సౌలభ్యం కొరకు రాష్ట్రంలో అనేక నూతన మండలాలు ఏర్పాటు చేసినారు. ఇప్పటి వరకు కూడ అయా ప్రాంతాల నాయకుల నుండి, ప్రజల నుండి వస్తున్న ఒత్తిడీలు, గతంలో కొన్ని గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికి సీఎం కేసీఆర్ నూతన మండలాలను ఏర్పాటు చేస్తున్నారు.

2వ పేజీలో



లిక్కర్ మాఫియా, స్కాంలకి కేరాఫ్ అడ్రస్‌గా మారిన

# కేసీఆర్ కుటుంబం

బంగారు తెలంగాణ అంటూ అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత

మెట్‌పల్లిలో మృతిచెందిన రైతులకు భీమా చెక్కులు ఎందుకు ఇవ్వలేదు

రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే ప్రజా సంగ్రామయాత్ర

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్ర 12వరోజు ద్విగ్విజయంగా మెట్‌పల్లి పట్టణంలోని హారిజన వాడలో శుక్రవారం కొనసాగింది. జ్యోతిరావుపూలే విగ్రహానికి సంజయ్ పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన హరిజన బస్తీల్లో పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బూటకపు వాగ్దానాలతో మోసపోయామని ఏదైనా మా హక్కుల కోసం పోరాటం చేయాలని హరిజనులు ఈ సందర్భంగా బండి సంజయ్‌ని కోరారు. వెంటనే స్పందించిన బండి సంజయ్ హరిజనుల హక్కుల కోసం తప్పకుండా పోరాటం చేస్తానని బిజెపి ఆధికారంలోకి వచ్చాన అందరికి న్యాయం చేస్తానని తెలిపారు.



2వ పేజీలో

కరీంనగర్ జిల్లాలో హీటెక్కిన

# రాజకీయం

సిట్టింగ్‌లకే మళ్లీ టిక్కెట్ దక్కేనా..?

టిక్కెట్ ఆశావాహుల్లో ఆందోళన



కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త: ఎంకిపెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్లు.. ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ జిల్లా పర్యటన అనంతరం ఏం ప్రకటన చేస్తారో అని టీఆర్ఎస్ ఆశావహుల్లో మరింత ఆందోళన రేకెత్తిస్తుంది. దీంతో అధికార పార్టీ సిట్టింగ్ టీఆర్ఎస్ నేతలు ఈ సారీ టిక్కెట్ రాకుంటే ఏం చేద్దాం అనే అంతర్గత ఆలోచనల్లో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. సమయం చూసి తిరుగుబాటు జెండా ఎగరవేయలనే ఉద్దేశ్యంతో ఆశావాహులు పావులు కదుపుతున్నట్లు కూడా ప్రచారం కొనసాగుతుంది. రాబోయే ఎన్నికల్లో సీటు దక్కదని తెలుసుకున్న కొందరు నేతలు ఏ పార్టీ వైపు వెళ్తె భవిష్యత్తు బాగుంటుందనే సమాలోచనలు చేస్తున్నట్లు వినికిడి. టిక్కెట్ ఆశించిన ఆశావాహులు ఫలితం దక్కకపోతే టీఆర్ఎస్ పార్టీని వీడీ, వేరే రాజకీయ పార్టీలోకి వెళ్లి వారి వ్యూహాన్ని అమలు చేసే దిశగా కొందరు ఉన్నట్లు చర్చ కొనసాగుతోంది.

2వ పేజీలో

కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులను

# పూర్తిచేయాలి

కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

కరీంనగర్,ప్రభాతవార్త: కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులను,వారం రోజుల్లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్‌లో ఆర్అండ్‌బి అధికారులు, కాంట్రాక్టర్‌లతో కలిసి కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులను కలెక్టర్ పరిశీలించారు.



2వ పేజీలో...

రూ.354 కోట్ల వ్యయంతో మరో 643 కొత్త క్వార్టర్ల నిర్మాణానికి

# సింగరేణి బోర్డు ఆమోదం

- మరో 18 నెలల్లో నిర్మాణం పూర్తి
- సిఎం ఆదేశాలతో దశలవారీగా నిర్మిస్తున్న సింగరేణి
- 2018 నుంచి ఇప్పటి వరకు 1853 కొత్త క్వార్టర్ల నిర్మించినట్లు సింగరేణి సిఅండ్ఎండి వెల్లడి

గోదావరిఖని, ప్రభాతవార్త

సింగరేణి ఉద్యోగులకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్రూం క్వార్టర్ల నిర్మాణంలో భాగంగా రెండవ దశలో రూ.354 కోట్ల రూపాయల వ్యయంతో 643 కొత్త క్వార్టర్లను నిర్మించేందుకు సింగరేణి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదం జరిగింది.



2వ పేజీలో...

# లిక్కర్ మాఫియా, స్కాంలకి కేరాఫ్ అడ్రస్‌గా మారిన కేసీఆర్ కుటుంబం

మొదటి పేజీ తరువాయి...

అనంతరం పాతబస్టాండ్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో బండి సంజయ్ మాట్లాడుతూ ఎప్పుడు సంవత్సరం గడుస్తుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారాని కెసిఆర్ కుటుంబంలో లిక్కర్ నుంచి స్కాం వరకు అన్ని అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారేనని కెసిఆర్ కుటుంబం స్కాంలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, తెలంగాణాలో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే ఈ ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. బిజెపి ఆధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క నరే ంద్ర మోడీని అడ్డుకోవడానికి అందరూ తుక్షగాళ్ళు ఏకమవుతున్నారాని, ప్రధాన మంత్రి అవాస యోజన కింద ఎంత మందికి ఇచ్చావో తెలపాలని, ఎంత మంది దళితులకు 3ఎకరాల స్థలం ఇచ్చారో తెలపాలని, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చిన కెసిఆర్ ఏం చేశారో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని ఎన్నికల సమయంలో ఉద్యోగ ప్రకటనలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికి ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పి కెసిఆర్ దేశ రాజకీయాల్లోకి వెళ్ళాలని అడిగారు. మెట్‌పల్లిలో మృతి చెందిన రైతులకు చెక్కులు ఎందుకు ఇవ్వలేదని, పంజాబ్‌లో రైతు కుటుంబాలకు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయని, మెట్‌పల్లి ఎమ్మెల్యేగా బిజెపి నాయకుడు విద్యాసాగర్‌రావు ఉన్నప్పుడు మెట్‌పల్లికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తిపు ఉండేదని, ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని నడపనోడు రాష్ట్రాన్ని ఏం పాలిస్తాడాని ఎద్దేవా చేశారు. లక్షకోట్లు పెట్టి కవిత ఢిల్లీలో లిక్కర్ దంద పెట్టిందని, పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌తో కెసిఆర్ కలిసి ఏకమయ్యారాని, కెసిఆర్ ఎంపిగా ఉన్నప్పుడు పార్లమెంట్‌లో తెలంగాణ గురించి ఉద్యమం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఇక్కడి ప్రాంతం వారు గల్ఫ్ దేశాలకు చాలా మంది వెళ్తున్నారాని గల్ఫ్ దేశాల నుండి తమ్ముళ్ళు డబ్బులు పంపితే వాటిని వాడుకుని వాళ్ళ గురించి మరిచిపోయిన కెసిఆర్ గల్ఫ్‌లో ఎవరైనా మృతి చెందితే వాళ్ళను ఆదుకోవడానికి ఎలాంటి ప్యాకేజిలు ప్రవేశపెట్టలేదని బిజెపి ఆధికారంలోకి రాగానే గల్ఫ్ సోదరులకు ప్రత్యేక ప్యాకేజి ప్రకటిస్తామని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాకే ఉచిత విద్య, వైద్యంతో పాటు పక్కా ఇళ్ళు కట్టిస్తామని హామీ ఇచ్చారు. 250 కోట్లతో నువ్వు షుగర్ ఫ్యాక్టరీని తెరుస్తావా లేక పోతే అర్వింద్‌తో చెప్పి కేంద్ర ప్రభుత్వ నిధులు తెప్పిస్తామని తెలిపారు. లండన్, ఆమెరికా, బ్రిటన్‌ల కంటే మంచిగా 24గం.ల కరెంట్ అందిస్తామంటున్నారు ఎక్కడైనా వస్తుందా 24గం.ల కరెంట్ సరఫరా అని ప్రశి ్నంచారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారాని విమర్శించారు. కాగా బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక జగ్గాసాగర్ గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





# కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులను పూర్తిచేయాలి

మొదటి పేజీ తరువాయి...



ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈఈ సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, తహసిల్దార్ సుధాకర్, ఆర్అండ్‌బి ఏఈలు, మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ కామాలుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# రూ.354 కోట్ల వ్యయంతో మరో 643 కొత్త క్వార్టర్ల నిర్మాణానికి సింగరేణి బోర్డు ఆమోదం

మొదటి పేజీ తరువాయి...



మరో 18 నెలల్లో వీటి నిర్మాణం పూర్తి చేస్తామని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 2018 ఫిబ్రవరి 27న శ్రీరాంపూర్‌లో జరిగిన సింగరేణీయుల ఆత్మీయ సమ్మేళనంలో సిఎం కెసిఆర్ సింగరేణి వ్యాప్తంగా పాత క్వార్టర్ల స్థానంలో కొత్తవి, సౌకర్యవంతమైన క్వార్టర్లను సింగరేణి సంస్థ నిర్మించి ఇస్తుందని కార్మికులకు హామీ ఇచ్చారని, ఈ మేరకు ఇప్పటికే సింగరేణి సంస్థ భూపాలపల్లి, కొత్తగూడెం, ఆర్జీ 3 ఏరియా, సత్తుపల్లి ప్రాంతాల్లో 1853 క్వార్టర్లను నిర్మించిందని, రెండో దశలో ఇప్పుడు మరో 643 క్వార్టర్ల నిర్మాణంకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. సింగరేణిలో 43వ వేల మంది ఉద్యోగులు పని చేస్తుండగా, 49,919 క్వార్టర్లు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యమంత్రి ఆదేశానుసారం కొత్తగా గనులు విస్తరిస్తున్న ప్రాంతాల్లోనూ, కాలం చెల్లిన క్వార్టర్ల స్థానంలో ఆధునిక డబుల్ బెడ్ రూం క్వార్టర్లను నిర్మిస్తున్నామని అన్నారు. కార్పొరేట్ ఏరియాలో (కొత్తగూడెం) 209, కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ప్రాంతంలో 353చ సత్తుపల్లి ప్రాంతంలో 81 క్వార్టర్లను నిర్మిస్తున్న ప్రకటించారు.

**సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్‌గా సింగరేణి...:** కార్మికుల సంక్షేమానికి సింగరేణి సంస్థ పెద్దపీట వేస్తూ దేశంలో ఎక్కడా లేని అనేక పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి సూచన మేరకు కార్మికులకు ఉచిత కరెంట్, సొంతింటి నిర్మాణానికి 10లక్షల రూపాయల వడ్డీ లేని రుణం, కార్మికుల తల్లిదండ్రులకు ఉచిత వైద్యం, కార్మికుల పిల్లల ఉన్నత చదవులకు, ఫీజు రియంబర్స్ మెంట్, 10 రేట్లు పెంచి చెల్లిస్తున్న మ్యాచింగ్ గ్రాంట్, ప్రతి యేటా లాభాల్లో వాటా వంటి అనేక పథకాలు ఇక్కడ అమలు జరుగుతున్నాయని సిఅండ్ఎండి పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు, కార్మిక సంఘాలు సంస్థ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా ఈ యేడాది 700లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, ఈ దిశగా ఉద్యోగులందరూ కృషి చేయాలని, తద్వారా చరిత్రలోనే అత్యధిక లాభాలు, సంక్షేమం అందుకోవచ్చని అన్నారు.

# కరీంనగర్ జిల్లాలో హీటెక్కిన రాజకీయం

మొదటి పేజీ తరువాయి...

కరీంనగర్ జిల్లాలోని 4 నియోజకవర్గల్లో ప్రజా ప్రతినిధుల పనితీరుపై టీఆర్ఎస్ అదిష్టానం ఇప్పటికే అనేక సర్వేలు చేయించింది. ఈ సర్వేల ఆధారంగా కొంత మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ఈ సారీ మార్చక తప్పదన్న ఆలోచనలు గులాబి బాస్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో కేసీఆర్ నిర్వహించిన పార్టీ అంతర్గత సమావేశల్లో కొన్ని నియోజకవర్గల్లోని ఎమ్మెల్యేలా పని తీరు మార్చుకోవలని సూచించినట్లు ప్రచారం కొనసాగింది. అయితే ఈ సారీ జిల్లాలోని మూడు నియోజకవర్గల్లోని సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు ఇస్తే ఏ విధంగా పరిణామాలు ఉంటాయనే అంశంపై, ఇప్పటికే టీఆర్ఎస్ పార్టీ అదిష్టానం దృష్టి సారించింది. ఉప ఎన్నిక నేపథ్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి, టీఆర్ఎస్ అభ్యర్థికి గట్టి పోటి ఇచ్చి గెలిచారు. అయితే ప్రస్తుతం హుజురాబాద్ నియోజకవర్గంలో టీఆర్ఎస్ పట్టు నిలుపుకునేందుకు బలమైన ప్రజా ఆధారణ ఉన్న నేతకు రాబోయే ఎన్నికల్లో సీటు ఇచ్చి గెలిపించుకునే ప్రయత్నాలు సైతం కొనసాగుతున్నాయి. చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే పనితీరుపై అదిష్టాను అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఈ సారీ సిట్టింగ్ ఎమ్మెల్యేకు సీటు ఇస్తే గెలస్తాడా లేదా అనే అంశాలపై సర్వేను నిర్వహించినట్లు తెలుస్తోంది. మానకొండూర్ నియోజకవర్గంలో రెండు సార్లు పోటీ చేసి గెలిచిన అభ్యర్థిని ఈ సారీ కొనసాగిస్తారా లేక మరొకరికి ఈ సీటును కేటాయిస్తారా అనే అనుమానాలు రేకేత్తుతున్నాయి. కరీంనగర్ నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్యెల్యేగా గెల్చిన అభ్యర్థికి, నియోజకవర్గంలో ప్రజల నుంచి ఏ విధమైన స్పందన ఉంది, మళ్లీ టికెట్ ఇస్తే గెలుస్తారా లేదా అనే అంశాలపై అదిష్టానం ఇప్పటికే వివరాలు సేకరించినట్లు సమాచారం. ఈ ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేల పనితీరు, ప్రజల స్పందన, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి సమీకరణాలను బేరీజ్ వేసుకున్న అనంతరం అదిష్టానం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వీరిని కొనసాగించాల వద్దా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గులాభి బాస్ నిర్వహించిన అంతర్గత సర్వేలు ఏం చెబుతున్నాయి, ఏ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు రాబోయే ఎలక్షన్స్‌లో టికెట్ దక్కబోతుంది అనే అందోళన రోజురోజుకు ఆశావాహుల్లో పెరిగిపోతుంది. టికెట్ ఎవరికి ఇస్తారనే విషయంలో ఆందోళన చోట నేతల నుంచి బడ నేతల వరకు కొనసాగుతుంది. పార్టీకి విశ్వాసంగా ఉండి, పార్టీ కోసం అంతర్గతంగా పనిచేస్తూ, ఒక్కసారైన టికెట్ రాకపోతుందా అని ఎదురుచూసే నేతలు జిల్లాలో ఎక్కువైపోయారు. దీంతో కరీంనగర్ జిల్లాలో రాజకీయం మరింత హీటెక్కిందనే చెప్పుకోవచ్చు. ఈ సారీ కూడా సిట్టింగ్‌లు వారికే టికెట్ కావాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు సమాచారం. జిల్లాలోని నియోజకవర్గల్లో గులాబి అధినేత నిర్వహించిన అంతర్గత సర్వేలు ఎవరికి అనుకూలంగా, మరీ ఎవరికి ప్రతికూలంగా ఉన్నాయో ఇక వేచి చూడల్సిందే మరీ.

# నూతన మండలాల రగడ

మొదటి పేజీ తరువాయి...

అందులో భాగంగానే జగిత్యాల జిల్లాలో కొద్ది రోజుల క్రితమే రెండు నూతన మండలాలు ఏర్పాటు చేశారు. అందులో ఒకటి వెల్కటూర్ మండలం నుండి ఎండపల్లి గ్రామాన్ని వేరుచేసి మండల కేంద్రంగా ఏర్పాటు చేశారు. కాగా అందులో కొన్ని గ్రామాలు వెల్కటూర్ మండలం నుండి కలుపగా, మరి కొన్ని గ్రామాలను పాలకుర్తి మండలం నుండి కలిపారు. అలాగే మెడిపల్లి మండలం నుండి నూతనంగా భీమారం మండలాన్ని కొద్ది రోజుల క్రితమే ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఈ నెల 7న జగిత్యాలలో నిర్వహించిన భారి భహిరంగా సభలో కొరుట్ల ఎమ్మెల్యే, జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బండలింగాపూర్ గ్రామస్తుల ఒత్తిడి మేరకు బండలింగాపూర్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేస్తున్నట్లు హమి ఇచ్చారు. దీంతో బండలింగాపూర్ గ్రామ ప్రజలు ఆసభలోనే సీఎం కేసిఆర్‌కు కృతజ్ఞాతలు తెలిపారు. కాగా గతంలో రాయికల్ మండలంలోని ఒడ్డెలింగాపూర్ గ్రామాన్ని కవిత విన్నపం మేరకు 2019 లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ భహిరంగ సభలో సీఎం కేసిఆర్ ఒడ్డెలింగాపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని సభ ముకంగా హమి ఇచ్చాడు. కాని నేటి వరకు ఒడ్డెలింగాపూర్‌ను నూతన మండలంగా ఏర్పాటు చేయక పోవడంతో అ గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్లపై ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నారు. ఈ ఒడ్డెలింగాపూర్ గ్రామానికి దగ్గరగా బోర్నపల్లి, జగన్‌నాథ్‌పూర్, చింతలూరు, వస్తాపూర్, కట్కాపూర్, ధర్మాజిపేట, తాట్లావాయి. మంగ్యానాయక్ తండ, లాలీయానాయక్ తండ, ఒడ్డెరకాలని, కొత్తపేట, భూపతిపూర్, కైరిగూడేం తో 13 గ్రామాలు ఒడ్డెలింగాపూర్ కు దగ్గరగా ఉంటాయి. అలాగే రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత కొంత కాలంగా ధర్నాలు, రాస్తారోకొలు, దీక్షలు చేస్తున్నారు. అంతే కాకుండా ప్రభుత్వ దిష్ట బోమ్మలు దగ్దం చేస్తున్నారు. అల్లీపూర్ గ్రామానికి దగ్గరగా సింగరావ్ పేట, కిష్టంపేట, కుర్మపల్లే, రాంనగర్, ఉప్పుమడుగు, అయోద్య, ఆలూర్, రాజనగర్ 8 గ్రామాలు అల్లీపూర్‌కు దగ్గరగా ఉంటాయి. అంతే కాకుండా మెట్‌పల్లి మండలంలోని జగ్గాసార్ గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆ గ్రామానికి చెందిన ప్రజలు, యువకులు, మహిళలు 98 రోజుల నుండి రహదారులపై ధర్నాలు, గ్రామాల్లో నిరసనలు చేస్తున్నారు. జగ్గసాగర్ గ్రామానికి దగ్గరగా కొండ్రికర్ల, కొనారావు పేట, రామలచ్చక్కపేట, ఏఎస్ఆర్ తండా, ఆత్మనగర్, ఆత్మకూర్, పాటిమిది తండా, రంగారావు పేట, మెట్లచిట్టాపూర్, కేసిఆర్ తండా 10 గ్రామాలు జగ్గాసాగర్ గ్రామానికి దగ్గరగా ఉంటాయి. ఈ నేపత్యంలో సిఎం కేసిఆర్ ఈ నెల 7 జగిత్యాల భహిరంగ సభలో బండలింగాపూర్‌ను మండలంగా ఏర్పాటు చేస్తానని హమి ఇచ్చిన వెంటనే జగ్గాసాగర్ గ్రామస్తులు అదే గ్రామంలో ప్రదాన వీది వద్ద సీఎం కేసిఆర్ డౌన్ డౌన్ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు డౌన్ డౌన్ అంటు ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు దిష్టి బోమ్మను దగ్దం చేశారు. అనంతరం గురువారం రోజున జగ్గాసాగర్ తో పాటు పలు గ్రామాల ప్రజలు మెట్‌పల్లి చేరుకోని జగ్గాసాగర్‌ను మండలం చేయాలని ర్యాలి నిర్వహించి నిరసనలు తెలిపారు.

కాగా జగిత్యాల జిల్లాలో ఇప్పటికే 18 మండలాలు ఉండగా ఎండపల్లి, భీమారం రెండు నూతన మండలాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాగా ఇప్పటికి 20 మండలాలు అయినాయి. జగిత్యాల భహిరంగ సభలో సీఎం కేసిఆర్ బండలింగాపూర్ ను నూతన మండలంగా ఏర్పాటు చేస్తా నని తెలుపడంతో జిల్లాలో 21 వ మండలం కావస్తుంది. దీంతో సీఎం కేసిఆర్ బండలింగాపూర్‌ను నూతన మండలంగా ఏర్పాటు చేస్తానని ప్రకటించడంతో రాయికల్ మండలంలోని ఒడ్డెలింగాపూర్, అల్లీపూర్ గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేయాలని కోరడం తోపాటు మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామాన్ని మండల కేద్రంగా ఏర్పాటు చేయాని అయా గ్రామాల ప్రజలు కోరడంతో జగిత్యాల జిల్లాలో మల్లి నూతన మండలాల ఏర్పాటు పై రగడ మొదలైంది. ప్రభుత్వం నూతన మండలాల ఏర్పాటుపై ఏనిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాలి.

### రెండు మండలాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను వినతి పత్రం ఇచ్చాం

**వైద్యులు సంజయ్ కుమార్, ఎమ్మెల్యే జగిత్యాల**



రాయిలక్ మండలంలోని ఒడ్డెలింగాపూర్, అల్లీపూర్ గ్రామాలను మండలాలుగా అయా గ్రామాల ప్రజల కోరిక మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ జి. రవికి వినతి పత్రం అందజేశామని, కలెక్టర్ అయా గ్రామాలలో ప్రజా దర్బార్‌లు ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాలు సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారని, ప్రభుత్వ నిర్ణయం వచ్చేవరకు వేచి చూడాలన్నారు.

# కమనీయం రమణీయం జ్ఞాన సరస్వతి ఆలయ ప్రతిష్ట

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న జ్ఞాన సరస్వతి ఆలయ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా కమనీయంగా రమనీయంగా వేలాదిమంది భక్తులసంద్రములో నిర్వహించారు. ఈ మేరకు వేద పండితులు జగన్నాథ విష్ణువర్దనా చార్యులు వారి శిష్యబృందంతో కనివిని ఎరుగని రీతిలో జ్ఞన సరస్వతి ప్రతిష్ట మహోత్సవాన్ని వేదమంత్రాల సాక్షిగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వజస్థంబాన్ని ఆలయప్రాంగాణం ముందట ప్రతిష్ట చేశారు. జిల్లా నలుమూలల నుంచి వేలాది భక్తులు విద్యార్థులు జ్ఞాన సరస్వతి అమ్మవారితో పాటు లక్ష్మిదేవి, లలితాదేవి, వినాయకుడు, పంచముఖ ఆంజనేయస్వామి, మానసదేవి నవగ్రహాలనుదర్శనం చేసుకుని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు.



సుమారు పదివేల మందికి పైగా భక్తులు ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో బాగస్వాములు అయ్యారు. కరీం నగర్‌లోని మీనాక్షి సూపర్ స్పెషాలిటి హస్పిటల్ యాజమాన్యం గత నాలుగు రోజులపాటు వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, ఎమ్మెల్యే సతీమణి సుంకె దివేన, మండల తహసీల్దార్ అంబటి రజిత, సింగిల్ విండో చైర్మెన్ మల్లారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, ట్రస్మా రాష్ట్ర అద్యక్షులు యాదగిరి శేఖర్రావు ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అదినేత నరేందర్‌రెడ్డి, సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి, సరస్వతి ఆలయ కమిటి నిర్వాహకులు ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవీన్‌కుమార్, సంబోజి శేఖర్, పుల్యాల లక్ష్మారెడ్డి, గుర్రం ఆనందరెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్, కుర్మచలం రత్నాకర్, మొలుమురి రమేష్, తమ్ముడి కనకరాజు, నాగోదు వినోద్‌కుమార్, దేవానంద్, రవికుమార్, మాజీ చైర్మెన్ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, హన్మంతరెడ్డి, లింగయ్య, పలువురు భక్తులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గోన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాకారుల ప్రదర్శన

రామగిరి, డిసెంబర్09, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కొరకు చేపడుతున్న పలు సంక్షేమ పథకాలపై మండలంలోని లొక్కకేసారం గ్రామంలో మంథని సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారుల బృందం పాట రూపంలో ప్రదర్శించి శుక్రవారం అవగాహన కల్పించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని లొక్కకేసారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కొరకు నిరంతరంగా చేడుతున్న వివిధ సంక్షేమ పథకాలపై తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారుల బృందం సభ్యులు కొండ్ర వెంకన్న, దయానర్సింగ్‌ల బృందం ప్రజలకు వివరించారు.

## బిఆర్ఎస్ నేతల సంబరాలు

రామడుగు ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పేరును భారత్ రాష్ట్ర సమితి పార్టీగా ఆమోదిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నుంచి బిఆర్ఎస్ అధ్యక్షులు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అధికారికంగా ఉత్తర్వులు అందిన నేపథ్యంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆదేశాల మేరకు రామడుగు మండలశాఖ మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, మాజీ ఎంపిపి మార్కొండ కిష్టారెడ్డి, సర్పంచ్‌లు జవ్వాజి శేఖర్, నాగుల రాజశేఖర్, గుండి ప్రవీణ్, ఎంపిటిసి వంచ మహేందర్ రెడ్డి, కనకం కనుకయ్య, గుర్రం రాజశేఖర్, సీనియర్ నాయకులు లంకమల్లేశం, పుదూరి మల్లేశం, తడగొండ అజయ్, రాజు, పెంటి శంకర్, బత్తిని తిరుపతి, శనిగరపు అనిల్, బిసి సెల్ మండల అద్యక్షులు ఎడవెల్లి మల్లేశం, యూత్ మండల అద్యక్షులు అరెపెల్లిప్రశాంత్, కొత్తూరి నారాయణ, ఎస్సీ సెల్ మండల అద్యక్షులు శనిగరపు అర్జున్, మైనార్టీ సెల్ మండల అద్యక్షులు ఎండి మోయిజు, బిఆర్ఎస్‌విమండల అద్యక్షులు బండారి చరణ్, గ్రామశాఖ అద్యక్షులు హరిక ృష్ణ, అంజయ్య, కిరణ్, జలపతి, సత్తయ్య, రాగంమల్లయ్య, మధం రమేష్, శారద, తదితరులు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల సంబురాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి భారత రాష్ట్ర సమితిగా అధికారికంగా ప్రకటించిన సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దపల్లి బిఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, సలేంద్ర రాములు, ఎంపిటిసిలు జక్కుల రుక్కమ్మ, లక్ష్మిరాజం, సరోజన, రాంరెడ్డి, కిసన్, భూమయ్య, వెంకన్న, బాబు, పోసాని సతీష్, ప్రదీప్ తదితరులున్నారు.

## నల్ల గనులపై నల్ల బ్యాడ్జీలతో నిరసనలు

రామగిరి, డిసెంబర్09, ప్రభాతవార్త



సింగరేణిలోని కార్మికలకు సంబంధించిన 11వ వేతన సవరణ జాప్యంకు నిరసనగా శుక్రవారం ఏరియాలోని కార్మిక సంఘాల నాయకులు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసనలను తెలిపి సంబంధిత మేనేజర్లకు వినతి పత్రాలను అందించారు. వివరాల్లోకి వేళ్ళితే సింగరేణిలోని కార్మికులు 11వ వేతన ఒప్పందంలో మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎల పరిధిలోని ఆయా నల్ల గనులపై, స్థానిక డిస్పెన్సరీలోని సిబ్బంది జాప్యంకు నిరసనగా జాతీయ సంఘాల నాయకులు కలిసి తీసుకున్న నిర్ణయంతో ఆయా సంఘాల నాయకులు ఉదయం షిఫ్టులో కార్మికులతో కలిసి నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసనలను తెలిపిన నాయకులు డిపిఈ గైడ్‌లైన్స్‌తో సంబంధం లేకుండా 11వేతన సవరణ చేయాలని నినాదాలు చేశారు. ఈ నల్ల బ్యాడ్జీల నిరసన కార్యక్రమాల్లో ఆయా గనులపై ఏఐటీయూసీ నాయకులు వైవిరావు, జూపాక రామ్ చంద్రర్, తిరుపతి రావు, ఎంఆర్సీ రెడ్డి, బీఎంఎస్ నాయకులు ఆరుకాల ప్రసాద్, మామిడి స్వామి, సాగర్, సంపత్, సిఐటీయూ దొమ్మటి కొమురయ్య, తదితరులున్నారు.

## నాగార్జున మిల్క్ డైరి ప్రారంభం

రామడుగు ప్రభాతవార్త:

నాగార్జున మిల్క్ డైరి వారి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష్మి మిల్క్ పార్లర్‌ను శుక్రవారం మండల కేంద్రంలో రామడుగు ఎస్సై కె. అంజయ్యగ్రామ సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్ మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, నాగార్జున డైరి సెల్స్ మేనేజర్ నోముల పర్శరాములు కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ పంజాలప్రమీల ఎస్సై అంజయ్యను మిల్క్ డైరి ప్రోప్రైటర్ ఆరెపల్లి మధు శాలువాతో వారిని ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి మిల్క్ డైరి ప్రోప్రైటర్ ఆరెపల్లి మధు, ఉపసర్పంచ్ వడ్లూరి రాజు, వార్డు సభ్యులు ఎండి మోయిస్, నీలం రవి, జవ్వాజి కాంతయ్య, కో ఆప్షన్ సభ్యులు మాదం ఎల్లయ్య, ఎండి అరిఫ్, మామిడి అంజయ్య, జెట్టిపల్లి అనిల్‌కుమార్, జెట్టిపల్లి వీరయ్య, ఆరెపలిల శేఖర్, శ్రీకాంత్, బొమ్మెన గంగయ్య, కుంటాల అజయ్, ఆరెపల్లి అనిల్, అరెపల్లి రమేష్, జెట్టిపల్లి శ్రీను, నాగి లక్ష్మణ్, తదితరులు పాల్గోన్నారు.

## గీతా కార్మిక సేవా సమితి మల్లాపూర్ అధ్యక్షుడిగా స్వామిగౌడ్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

తెలంగాణ గౌడ గీతా కార్మిక సేవా సమితి మల్లాపూర్ మండలాధ్యక్షుడిగా బండి స్వామిగౌడ్‌ను నియమిస్తున్నట్లు తెలుపుతూ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం తిరుపతిగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శుక్రవారం నియమక పత్రాన్ని జారీ చేశారు. అలాగే ప్రదాన కార్యదర్శిగా గుండు భూమగౌడ్, ఉపాధ్యక్షుడిగా అబ్బూరి రవీంధర్, వీరేశంగౌడ్, జాయింట్ సెక్రటరిలు అబ్బూరి నవీన్‌గౌడ్, పంజాల నర్సాగౌడ్‌లు నియమకమయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముస్కెం సంజీవ్‌గౌడ్, బండి లింగాగౌడ్, నాయకులు లింగంపల్లి నరేష్, తాల్లపల్లి సత్యంగౌడ్, పెరుమాండ్ల శ్రీనివాస్‌గౌడ్, గంగాధర్, ప్రతాప్‌గౌడ్, తదితరలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నల్ల గనులపై నల్ల బ్యాడ్జీలతో నిరసనలు

రామగిరి, డిసెంబర్09, ప్రభాతవార్త

సింగరేణిలోని కార్మికలకు సంబంధించిన 11వ వేతన సవరణ జాప్యంకు నిరసనగా శుక్రవారం ఏరియాలోని కార్మిక సంఘాల నాయకులు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసనలను తెలిపి సంబంధిత మేనేజర్లకు వినతి పత్రాలను అందించారు. వివరాల్లోకి వేళ్ళితే సింగరేణిలోని కార్మికులు 11వ వేతన ఒప్పందంలో మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎల పరిధిలోని ఆయా నల్ల గనులపై, స్థానిక డిస్పెన్సరీలోని సిబ్బంది జాప్యంకు నిరసనగా జాతీయ సంఘాల నాయకులు కలిసి తీసుకున్న నిర్ణయంతో ఆయా సంఘాల నాయకులు ఉదయం షిఫ్టులో కార్మికులతో కలిసి నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసనలను తెలిపిన నాయకులు డిపిఈ గైడ్‌లైన్స్‌తో సంబంధం లేకుండా 11వేతన సవరణ చేయాలని నినాదాలు చేశారు. అనంతరం ఆయా గనుల మేనేజర్లకు వేతన సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ విన్నవించారు. ఈ నల్ల బ్యాడ్జీల నిరసన కార్యక్రమాల్లో ఆయా గనులపై ఏఐటీయూసీ నాయకులు వైవిరావు, జూపాక రామ్ చంద్రర్, తిరుపతి రావు, ఎంఆర్సీ రెడ్డి, బీఎంఎస్ నాయకులు ఆరుకాల ప్రసాద్, మామిడి స్వామి, సాగర్, సంపత్, సిఐటీయూ దొమ్మటి కొమురయ్య, తదితరులున్నారు.

## ఓసిపి త్రీ 6 సీఎస్పీలో అభివృద్ధి పనులను పరిశీలించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఓసిపి త్రీ 6 సీఎస్పీలో అభివృద్ధి పనులను సింగరేణి ఆర్జీ 2 ఏరియా జిఎం ఎ.మనోహర్ శుక్రవారం పరిశీలించారు. లైన్ నెంబర్ 4లో నూతన సైలు బంకర్ నిర్మించడానికి రేకు లోడింగ్ లైన్ నెంబర్ 6లో ఉన్న బంకర్‌కు మార్చడానికి అవసరమైన రైలే ్వ నెంబర 5, 6 ఎక్స్‌టెన్షన్ చేసి లైన్ నెంబర్ 3 వద్ద కలపడానికి జరిగిన పనులను వారు పరిశీలించారు. అలాగే కొత్తగా నిర్మించిన ఇన మోషన్ వే బ్రిడ్జీని తొందరగా కమీషన్ చేసేందుకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట డిజిఎం సివిల్ ధనుంజయ, సిహెచ్‌పి ఎస్ఇ సదానందం ఉన్నారు.

## అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

ముత్తారం, ప్రభాతవార్త.

మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌లో టిజిటి సోషల్ సబ్జెక్ట్ బోధించేందుకు సంబంధిత అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ విఎస్‌వి.రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. బిఏ డిగ్రీ, సోషల్ మెథడాలజీతో బిఇడి ఆంగ్ల మాధ్యమంలో ఉత్తీర్ణులై ఉండాలని, అర్హతలు కలిగి ఉన్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లు, జిరాక్స్ కాపీలతో ఈ నెల 12న ఉదయం 10.30గంటలకు జరిపే డెమో క్లాస్‌కు హాజరు కావాలని సూచించారు. గౌరవ వేతనం 18,200 రూపాయలుంటుందని తెలిపారు. హావర్లీ బేసిక్ ప్రాతిపదికన ఈ పోస్ట్ భర్తీ చేయబడుతుందని తెలిపారు.

## జమ్మికుంటలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట గాంధీ చౌక్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాల నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగ పాణి మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందంటే దానికి కారణం సోనియాగాంధీ చలవే అని అంతే కాకుండా బడుగు, బలహీన వర్గాలకు పేద ప్రజలకు ఎస్‌సి, ఎస్‌టిలకు, మైనార్టీలకు చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయిని రవి, మత్స్య శాఖ జిల్లా అధ్యాక్షులు పింగిళి రాకేష్, జిల్లా ఎస్‌టి సెల్ ఉపాధ్యక్షులు మానుపాటి సూర్య, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ సాయిని రమ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రేణుక, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, ఎండి.సలీం, ముద్దమల్ల రవి, శంకర్ చిట్యాల, సజ్జు, ఇమ్రాన్, తిరుపతి రెడ్డి, మహేష్, అయోధ్య గౌడ్, మంద అశోక్ గౌడ్, దేవేందర్, రంజీత్ రెడ్డి, శ్రీనివాస్, శేఖర్, విన్ను, శివ తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా ఆమోదించడం పట్ల సంబురాలు

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని భారత్ రాష్ట్ర సమితి పార్టీగా అధికారికంగా మారుస్తూ పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించడం పట్ల హర్షిస్తూ స్థానిక టీఆర్ఎస్ యువజన నాయకులు టపాసులు కాల్చి, సంబురాలు జరిపారు. తెలంగాణ భవన్‌ఓ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ జెండా ఎగురవేసి, నూతన లోగోను ఆవిష్కరించిన సందర్భంగా కోరుట్ల ఎమె ల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశానుసారం పార్టీ అధ్యక్షులు అన్నం అనీల్ సూచనలతో సంబురాలు నిర్వహించినట్లు యువజన నాయకులు ఎండి.సనావొద్దీన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో అమలు చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారన్నారు. రానున్న రోజులో అన్నిరాష్ట్రాల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి, కేసీఆర్ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాటం కృష్ణ, ఆనంద్, మోసిన్, నగేష్, ముబీన్, ఫిర్దోస్, అస్లాం, గఫార్, వసిక్ రెహ్మాన్, అమీర్, ఇమ్రాన్, షకీల్ తదితరులు పాల్గొన్నాం

## సుందిళ్ల నరసింహస్వామి హుండీ లెక్కింపు పూర్తి

రామగిరి, డిసెంబర్09, ప్రభాతవార్త



మండలంలోని సుందిళ్ల శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయ హుండీ లెక్కింపును శుక్రవారం నిర్వహించగా రూ.5,09,750, వచ్చినట్లు ఆలయ ఏఓ కొండపర్తి రాజ్‌కుమార్ తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని సుందిళ్ల గ్రామంలోని 900సంవత్సరాల చరిత్ర గల పురాతన పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయంలోని హుండీని శుక్రవారం 11గంటలకు సర్పంచ్ దాసరి లక్ష్మి, జిల్లా దేవస్థాన పర్యవేక్షకులు సత్యనారాయణ, ఆలయ అర్చకులు రుద్రబట్ల శర్మ, చైర్మెన్ సమ్మయ్య, కమీటీ సభ్యుల సమక్షంలో లెక్కించగా రూ.రూ.5,09,750, వచ్చినట్లు ఆయన తెలపారు. ఈ లెక్కింపు క్రమంలో టూటౌన్ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మినారాయణల బందోబస్తుల మధ్య లెక్కింపు కార్యక్రమంను కొనసాగించిన్నట్లు, ఆలయ ఏవో తెలిపారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహా తల్లి సోనియగాంధీయన్నారు. వచ్చే జన్మదిన సమయం వరకు హిమాచల్ ప్రదేశ్ మాదిరిగానే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి సోనియాగాంధీకి తెలంగాణ రాష్ట్రాన్ని బహుమానంగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, నాయకులు లింగారెడ్డి, మహిపాల్‌రెడ్డి, కృష్ణప్రసాద్, నర్సయ్య, అమరేందర్, రిజ్వాన్, వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని 33/11కెవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తు దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ శ్యామ్ తెలిపారు. శనివారం 2గంటల నుండి 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ప్రత్యేక డ్రైవ్‌లో 762దరఖాస్తులు-తాసీల్దార్ చల్లా

రామగిరి, డిసెంబర్09, ప్రభాతవార్త



రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ ఆదేశాలతో మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో మొత్తం 762 దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ చల్లా రాంమోహన్ శుక్రవారం తెలిపారు. వివరాల్లోకి వేళ్ళి రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ ఆదేశాలతో రామగిరి మండలం లోని ప్రతి గ్రామంలో బిఎల్‌ఓలు ఆధ్వర్యంలో 18ఏళ్ళు నిండిన ప్రతివారి నుంచి దరఖాస్తులను స్వీకరించగా నూతనంగా 418దరఖాస్తులు, అదే విధంగా మరణించిన వారి పేర్ల తొలగింపు, పెళ్ళిల్లు, ఇతరత్రా కారణాలతో వివిధ గ్రామాలకు వలస వెళ్ళిన వారి నుంచి314, చిరునామా మార్పుల కొరకు30 మొత్తం దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. కాగా ఈ దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ ఆదేశాలతో పని చేయడం జరుగుతుందన్నారు.

## వైభవంగా శ్రీవేంకటేశ్వర గుంటి పెరుమాండ్ల జాతర

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రతి సంవత్సరం మార్గశిర మాసం ఫాద్యమి రోజు పట్టణ శివారులోని శ్రీవేంకటేశ్వర (గుంటి పెరుమండ్ల) జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింత సునీల్ వైదిక నిర్వాహణలో స్వామివారికి పంచామృతాభిషేకం, సహస్ర తులసి దళాల, నామాల పూజల నిర్వహించారు. అర్చకులు సునీల్ మాట్లాడుతూ రథంపై నుండి వచ్చే లడ్డు ప్రసాదం దొరికిన భక్తుల కోర్కెలు నెరవేరుతాయని, సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసమని, ఈ ప్రసాదం కొరకు భక్తులు పోటీ పడడం విశేషమన్నారు. జాతరలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద వితరణతో పాటూ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార ్యక్రమంలో అర్చకులు శంకర్‌శర్మ, ఫణీంద్రశర్మ, అరుణ్‌శర్మ, ఆదిశేషు, బట్టు హరికృష్ణ, సత్యపాల్, శ్రీపతి రమేష్, భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి అర్బన్ మండల కార్యదర్శిగా తుమ్మల గంగారాం

జగిత్యాల,ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ జగిత్యాల అర్బన్ మండల ప్రధాన కార్యదర్శిగా తుమ్మల గంగారాంను నియమిస్తూ ఆ పార్టీ అర్బన్ మండల అధ్యక్షులు గడ్డం రామిరెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. బిజెపిలో చురుకైన,క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా నిలిచిన గంగారాం ఈ పదవికి అర్హుడని భావించి నియామకం చేపట్టినట్లు మండల అధ్యక్షులు పేర్కొన్నారు. తన నియామకానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి గంగారాం కృతజ్ఞతలు తెలిపారు.

కోరుట్ల వార్త

## ఎక్స్‌ప్లోరిక విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:




సెల్ఫ్‌బీ ఇంటర్నేషనల్ లాంగ్వేజ్‌ఫర్ లైఫ్ వారు నిర్వహించిన పోటీల్లో, కరీంనగర్ జ్యోతినగర్ లోని ఎక్స్‌ప్లోరిక పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మిష్ట ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ పోటీల్లో 94 మంది విద్యార్థులు పాల్గొనగా 70 మంది ఉత్తీర్ణులు అయినట్లు వెల్లడించారు. బంగారు పథకాలు, ప్రశాంశ పత్రాలను విద్యార్థులకు చైర్మన్ ప్రసాద్ రావు, డైరెక్టర్ ప్రాచీలు అందజేసి, అభినందించారు.

## అవినీతి నిర్ములన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్ భగత్‌నగర్,ప్రభాతవార్త:



అంతర్జాతీయ అవినీతి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. శుక్రవారం కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ చాంబర్‌లో అవినీతిని నిర్మూలిద్దాం దేశాన్ని అభివృద్ధి చేద్దాం అనే నినాదంతో ముంద్రించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించినట్లు హామ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దనపూరి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ అవినీతిని అరికట్టినప్పుడే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఎవరైన లంచం అడిగితే టోల్ ఫ్రీ నెం.1064కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండకింది వేణు గోపాల్ శర్మ, ఎంపిడిఓ సంపత్ కుమార్, తిరుపతి, రవి, శ్రీదర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రజాసంగ్రామ యాత్ర విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ చేపట్టిన ప్రజా సంగ్రమయాత్రను విజయవంతం చేయడం కోసం యువకులతో రారాజు ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పెండెం గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 8సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ సరైనటువంటి ఉద్యోగాలు కల్పన లేక నిరుద్యోగులు రాష్ట్రంలో అనేక రకమైనటువంటి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరుద్యోగులు, యువకులు ప్రజా సంగ్రామ యాత్రకి తరలిరావాలని కోరుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకోవడం బండి సంజయ్ చేపట్టినటువంటి ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతం చేయాలని, అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల ప్రవీణ్, కాసుల గంగాధర్, రంజిత్‌రావు, రుద్ర విఘ్నేష్, రుద్ర ప్రశాంత్, వాసాల నవీన్, శ్రీకాంత్, సాయికుమార్, జీవన్, చిలువేరి భరత్, కిట్టు, రవి, అభిషేక్, లక్ష్మీపతి, విశ్వేశ్, దిలీప్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**కరీంనగర్,ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలను జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని పలుచోట్ల ఘనంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు నిర్వ హించారు. శుక్రవారం కరీంనగర్‌లోని అయ్యప్ప దేవాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన,అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ శ్రేణులు సమక్షంలో కేక్ కట్ చేసి,సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అదే విధంగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో,సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమాలను ఉద్దేశించి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సోనియా గాంధీకి,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.నిండు నూరేళ్ల ఆయురా రోగ్యాలతో ఉండాలని దేవుడిని వేడు కోవడం జరిగిందన్నారు.ఎంతోమంది ఉద్యమ కారుల బలిదానాలను గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని సోనియా గాంధీ సంకల్పించ దంతోనే,రాష్ట్ర ఏర్పాటు జరిగింద న్నారు. నాడు సోనియా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండక పోయి ఉంటే,ఆంధ్ర నాయకత్వం ఒత్తిడి మేరకు నేటికీ తెలంగాణ వచ్చి ఉండేది కాదన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి,రాష్ట్ర ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని,జిల్లా ప్రజల మనుస్సులో వారికి ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డి.కవ్వం పల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్య క్షురాలు చెర్ల పద్మ,నాయకులు శ్రావణ్ నాయక్,మేనేని రోహిత్ రావు,మడుపు మోహన్, మల్యాల సుజిత్,నాగి శేఖర్, కుర్ర పోశయ్య, రాజిరెడ్డి,కల్వల రామచందర్,షబానా బేగం, బాలబద్రి శంకర్,శివ ప్రసాద్,దన్న సింగ్,పొరండ్ల రమేష్,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**కోనరావుపేట,ప్రభాతవార్త**



కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ 75వ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా నేతృత్వంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో భాగంగా కెక్ కట్ చేసి,సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ పాషా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. తెలంగాణ ప్రజలు సోనియా గాంధీకి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకవచ్చి, తిరిగి కానుగా ఇచ్చేలా పని చేయాలన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి,గొట్టెరుక్మిణి,గోపాల్,ముదాం సత్యం,దేవరాజు, లింబయ్య, బండ సత్తయ్య,నాగండ్ల భూమేష్,శంకర్,అశోక్, చంద్రశేఖర్, ప్రకాష్, మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రక్త పరీక్షలు చేయించిన రాపల్లి సర్పంచ్ శ్యామ్

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం జెడ్పిటిసి రాపల్లి పాఠశాలలోని విద్యార్థినులకు గొల్లపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,రాపల్లి గ్రామ సర్పంచ్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామ్ మాట్లాడుతూ ఆడపిల్లల్లో రక్తహీనత ఏర్పడకుండా ముందు జాగ్రత్తగా రక్త పరీక్షలు చేయించి వారికి అవసరమగు మందులు సలహాలు ఇవ్వడం వల్ల అనారోగ్యానికి గురికాకుండా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయిలు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు లవకుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంభాలకు ఎమ్మెల్సీ పరామర్శ

**పెగడపల్లి - ప్రభాతవార్త :**
మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన బొయినిపల్లి లక్ష్మణ్‌రావు తల్లి అనంత లక్ష్మీ నాలుగురోజుల క్రితం ఆనారోగ్యం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పట్టబద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, నాయకులు ఓరుగల శ్రీనివాస్, చాట్ల విజయభాస్కర్, తడగొండ రాజు, ఆరికట్ల సంజీవ్, మంద సత్తయ్య, రాజేశం గౌడ్, బొడ్డు రమేష్, లిగంపెల్లి సత్తయ్య తదితరులు ఉన్నారు.

## గొల్లపల్లిలో ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ నిశాంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్రం ఎప్పటికి ఒక కలగానే మిగిలిపోయిన యావత్ 4 కోట్ల తెలంగాణ ప్రజానీకానికి వలస పెట్టుబడిదారుల నుండి విముక్తి కలిగించి,చిరకాల స్వప్నమైన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన త్యాగశీలి,ప్రజల కోసం పదవులను తృణప్రాయంగా వదిలిన త్యాగమూర్తి,60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్యదినం,రాష్ట్రమిచ్చిన సోనియమ్మ జన్మదినం సందర్భంగా మన తెలంగాణ తల్లి సోనియా గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపతూ ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజల గుండెల్లో చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు నిశాంత్ తెలిపారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాండ్ర సురేంధర్,భీమా సంతోష్,సర్పంచ్‌లు చిర్ర గంగాధర్,సరసాని తిరుపతిరెడ్డి,రేవల్ల సత్యనారాయణగౌడ్,ఉప సర్పంచ్‌లు కస్తూరి హరికిరణ్,వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ

**ఎలిగేడు,ప్రభాతవార్త :**




ఎలిగేడు మండలం ధూళికట్ట జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఎంపీపీఎస్ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు ధూళికట్ట సేవా సమితి వ్యవస్థాపకుడు గొల్లె భూమేష్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ ట్రస్ట్ వారందిస్తున్న రాగి జావ సేవించేందుకు, అల్పాహారం తినేందుకు స్టీల్ ప్లేట్స్,చెంచాలు అందించారు. ఈ సందర్భంగా భూమేష్ మాట్లాడుతూ ధూళికట్ట సేవా సమితి ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థికసహాయం,సామాజిక బాధ్యతగా అల్పాహారం అందించడంతోపాటు సమితి ద్వారా ప్లేట్స్ అందించడం జరిగిందన్నారు. ధూళికట్ట సేవ సమితి ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లె కావేరి, ఎంఈఓ కవిత, సర్నేని సుధాకర్‌రావు, మెండు రాజయ్య, మారుతి శ్రీనివాసరావులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సొనియాగాంధీ జన్మదిన వేడుకలు

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సొనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో ముఖ్య పాత్ర పొషించిన నాయకురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, బతికపల్లి, లింగాపూర్ సర్పంచ్‌లు తాటిపర్తి శోభరాణి, ఈరెల్లి శంకర్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయ భాస్కర్, సురకంటి సత్తిరెడ్డి, నాయకులు ఓరుగల శ్రీనివాస్, పురుషోత్తం, అనీల్‌గౌడ్, ప్రశాంత్, పటేల్ సత్యనారయణ రెడ్డి, ఆరికట్ల సంజీవ్, మద్దెల సుధీర్, తోట మల్లేశం, తిరుపతి, సత్తయ్య, చంద్ర శేఖర్ గౌడ్, రమేష్, జితేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్ జానారెడ్డి, ఝాన్సీ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా డాక్టర్ జానారెడ్డి, సిహెచ్ ఝాన్సీలు ఎంపికయ్యారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఏబీవీపీ 41వ రాష్ట్ర మహాసభల్లో రాబోయే సంవత్స రానికి గాను ఏబీవీపి నూతన రాష్ట్ర సారధులను ఎంపిక చేశారు.ఎన్నికల అధికారిగా ప్రమోద్ వ్యవహరించగా అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ జానారెడ్డి 1999 నుండి ఏబీవీపిలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం పటాన్ చెరువు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్లుగా విధులు నిర్వహించారు. నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన చింతకాయల ఝాన్సీది నల్లగొండ జిల్లా అనుముల మండలం అంబటిపల్లి గ్రామం.ఏబీవీపిలో వివిధ బాధ్యతలు నిర్వహించారు.ప్రస్తుతం జాతీయ కార్యవర్గ సభ్యురాలుగా కొనసాగుతున్న ఝాన్సీని నూతన కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.ఝాన్సీ ప్రస్తుతం మహాత్మా గాంధీ న్యాయ కళాశాలలో ఎల్ఎల్‌బి ఫైనల్ ఇయర్ చదువుతోంది. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను పలువురు అభినందించారు.

మెటుపల్లి వార్త

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో నేడు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్ కో ఎఇ రాజేంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కమాన్‌పూర్, రొంపికుంట విద్యుత్ సబ్ స్టేషన్ల మరమ్మత్తు పనుల దృష్ట్యా ఈ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 76వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆవరణలో కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూంపల్లి రాజయ్య కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ యూసుఫ్, లల్లూ, కుక్క రవి, అసం కుమార్, కొంతం శ్రీనివాస్, అప్సర్‌తోపాటు తదితరులున్నారు.

## టిఆర్ఎస్ నాయకుల సంబరాలు

ప్రభాతవార్త,గంగాధర..



తెలంగాణారాష్ట్రసమితి పేరును కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం బిఆర్ఎస్‌గా ఆమోదిస్తు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు అధికారికంగా లేఖ అందిన సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ఆదేశానుసారం గంగాధర మండలం మధురానగర్ ఎక్సు రోడ్ నందు టపాసుల పేల్చి సంబరాలు జరిపారు. కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలోకొండగట్టు ఆలయకమిటి డైరెక్టర్ పుల్కం నర్సయ్య,మండల టిఆర్ఎస్‌పార్టి అధ్యక్షులు మేచినేణి నవీన్‌రావు,ఆత్మ చైర్మన్ తూలం మల్లారెడ్డి,సర్పంచ్‌లు వేముల దామోధర్,లక్ష్మిరాజం,ప్యాక్స్ వైస్‌చైర్మన్ వేముల బాస్కర్,మార్కెట కమిటి డైరెక్టర్ తిరుపతి,అఖిల ,నాయకులు వేముల అంజి,సురేందర్,ఆకుల మధుసూధన్,తాళ్ళ సురేష్, అనిల , వెంకటేష్, ప్రవీన్, వినోద్, చందూ,వేణు, శ్రీకాంత్, నగేష్,రవి, మోహన్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆరట్టు ఉత్సవానికి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణల ఆదేశాల మేరకు పట్టణంలోని చెన్నకేశవనాథస్వామి ఆలయ ప్రాంగణంలోని కోనేరును మున్సిపల్ ఇంచార్జి కమీషనర్ రాజ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భండగా ఇంచార్జి కమీషనర్ మాట్లాడుతూ నేడు ఆరట్టు ఉత్సవం నిర్వహించనున్న తరుణంలో కోనేరు పరిసరాలను పరిశుభ్రం చేసి కోనేరులో నీటిపై ఉన్న చెత్తా చెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులచే తొలగింపజేసి బ్లీచింగ్ పౌడర్ చల్లించినట్లు తెలిపారు. అయ్యప్పస్వామి భక్తులకు ఇబ్బంది కల్గకుండా తగు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలు ముజిబ్, దర్మేంధర్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ కెసిఆర్ సర్కార్

**- దేశంలో బిజేపికి ప్రత్యామ్నయం బిఆర్ఎస్‌పార్టీ**

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:



టిఆర్ఎస్‌పార్టీని బిఆర్ఎస్‌పార్టీగా మారిన నేపథ్యంలో పార్టీ అధ్యక్షులు కెసిఆర్ బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మీడియాతో మాట్లాడుతూ అబ్‌కి బార్ కిసాన్ సర్కార్ కేసిఆర్ సర్కార్ అయేగా దేశ్‌కి నేత కెసిఆర్ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి దేశానికే అదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. రైతు బంధు, రైతుబీమా 24 గంటలు ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, కాళేశ్వరంప్రాజెక్టు నిర్మాణం, కంటివేలుగు పథకం, దళితబందు పథకం, విదేశీ విద్యా విధాన పథకం వంటి పథకాల అమలు ద్వారా తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమం పెట్టుబడుల ఆకర్షణ వంటి పద్ధతుల ద్వారా కేవలం ఎనిమిదిసంవత్సరాలలో తెలంగాణ దేశంలో ఆదర్శంగా నిలిచిందని అన్నారు. బిఆర్ఎస్‌పార్టీ దేశంలో అధికారంలోకి వస్తే కెసార్ ప్రధాన మంత్రి అయితే తెలంగాణలో అమలవుతున్న పథకాలన్నీ కూడా భారతదేశంలో అమలౌతాయని అన్నారు. దేశంలో ఉన్న నీటి వనరులను వాడుకోవడంలో ఇప్పటి వరకు ఉన్నప్రభుత్వం విఫలం అయిందని, బిజేపి ప్రభుత్వం కేవలం కొంమంది పెట్టుబడిదారుల చెతుల్లో బంది అయిందని అన్నారు. పెట్టుబడిదారులకు పారిశ్రామిక రుణాలు మాఫీ చేయడం బాధకరమని, కెసిఆర్ నాయకత్వంలో భారతదేశం బంగారు భారత దేశంగామారుందని అన్నారు.

## సహర ఇండియా డిపాజిట్ సొమ్ము చెల్లింపుపై ఎంపికి ఏజెంట్ల వినతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



సహర ఇండియాలో డిపాజిట్ సొమ్ము కాలపరిమితి పూర్తయిన గాని తిరిగి డిపాజిట్ చేస్తూ కాలపరిమితి పెంచడం వల్ల ఖాతాదారులు డిపాజిట్ సొమ్ము చెల్లించాలని తమపై ఒత్తిడి చేస్తున్నారాని సహార ఇండియా ఏజెంట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్‌కి శుక్రవారం మెట్‌పల్లిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏజెంట్లు మాట్లాడుతూ సహార సంస్థలో కాలపరిమితి పూర్తి అయిన డిపాజిట్ సొమ్ము చెల్లించకుండా ఒక స్కీం నుండి మరో స్కీం లోకి డిపాజిట్ సోమ్ము మార్చుతూ ఖాతాదారులకు ఇవ్వకపోవడంతో ఖాతాదారులు ఒత్తిడి చేస్తున్నారాని ఇట్టి విషయమై మెట్‌పల్లి, కోరుట్ల సహార బ్రాంచ్ ఏజెంట్ల కాలపరిమితి పూర్తయిన డిపాజిట్ సొమ్మును ఆయా ఖాతాదారులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ముత్యాల నరేష్, జక్కుల గణేష్, తాండ్రియాల నారాయణ రామస్వామి, రవిలు పాల్గొన్నారు.

## బియ్యపు గింజపై బంగారంతో 'జై బిఆర్ఎస్'

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :




టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా ఆవిర్భావం అయిన సందర్భంగా మెట్‌పల్లి మండలం బండ లింగాపూర్ గ్రామానికి చెందిన స్వర్ణకారుడు ముప్పిడి సురేష్ బియ్యపు గింజపై బంగారంతో 'జై బిఆర్ఎస్' అని రాశాడు. ఇటీవల తమ గ్రామమైన బండలింగాపూర్‌ను మండల కేంద్రంగా ప్రకటించినందుకు సిఎం కెసిఆర్‌కు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు, రాష్ట్ర యువ నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ బియ్యపు గింజపై బంగారంతో 'జై బిఆర్ఎస్'ను తయారు చేసినట్లు తెలిపాడు.

## ముస్లిం కమ్యూనిటి అధ్యక్షుడికి సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ఇటీవల జరిగిన మర్కాజి ఇంతేజామి ముస్లిం కమ్యూనిటి ఎన్నికలలో పట్టణాధ్యక్షుడిగా గెలుపొందిన మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషాతో పాటు కౌన్సిలర్ మహ్మద్ షాకీర్ సిద్ధిఖీని పట్టణంలోని మదీనా, అర్బన్ మసీదులలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ముస్లిం మత పెద్దలు, యూత్ సభ్యులు శుక్రవారం శాలువతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షునిగా సహాయ సహకారాలు అందిస్తామని యూత్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మసీద్ అధ్యక్షులు ఖదీర్, షంషీర్, అజీమ్, యూసుఫ్, తమీస్, సమీ, సమీర్, ముజ్జు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## రైతు సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడి ముందస్తు ఆరెస్ట్ అప్రజాస్వామికం

**-టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ కోరుట్ల నియోజకవర్గంలో పాదయాత్రలో భాగంగా రైతు సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, నిజామబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి, వెంపేట ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీన్‌కుమార్‌లను పోలీసులు ముందస్తు ఆరెస్ట్ చేయడం ఆప్రజాస్వామికమని టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రులు వచ్చినప్పుడు, ఇటీవల సిఎం వచ్చినప్పుడు, ఇప్పుడు బండి సంజయ్ వచ్చినప్పుడు రైతు సంఘం నాయకులను ఆరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని అని చెప్పి బాండ్ పేపర్ ఇచ్చిన అర్వింద్ తెరిపించలేని పక్షంలో తన స్వంత డబ్బులతో ఫ్యాక్టరీ నడిపిస్తానని లేకుంటే రాజీనామా చేస్తానని సహచర ఎంపి మాట తప్పాడని తెలిపారు. బండి సంజయ్ నీకు చిత్తశుద్ధి ఉంటే మీ పార్టీ నుండి దొంగ హామీలు ఇచ్చిన అర్వింద్‌ని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని లేదా పార్టీ మాటల పార్టీ చేతల పార్టీ కాదని బండి సంజయ్ ఒప్పుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి చాత గాకుంటే ఫా ్యక్టరీని కేంద్ర ప్రభుత్వానికి అప్పుజెప్పాలని ఇటీవల మాట్లాడిన బండి సంజయ్....కేంద్రంలో ఆధికారంలో ఉన్నది బిజెపి పార్టీయే కాదా గత తొమ్మిది సం.లుగా ఇప్పటి వరకు ఫ్యాక్టరీ ఎందుకు తెరిపించలేకపోయారో తెలపాలని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పభుత్వాలు దొంగ నాటకాలు ఆడుతూ రైతులను గోస పెడుతున్నారాని రాబోయే ఎన్నికల్లో రైతులు, ప్రజలే ఆయా ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

### బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం...

తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ కోరుట్ల నియోజకవర్గంలో పాదయాత్రలో భాగంగా రైతు సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, నిజామబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి, వెంపేట ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీన్‌కుమార్‌లను పోలీసులు ముందస్తు ఆరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు బండి సంజయ్ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు వచ్చిన ప్రతి సారీ రైతులను ఇలా ఆరెస్ట్ చేయడ ఏంటని ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వాలు ఆదికారంలో ఉన్నప్పటికి



ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని ఇచ్చిన హామీ ప్రకారం తెరిపించకపోగా రైతు నాయకులను ఆరెస్ట్ చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంది బుచ్చిరెడ్డి, గడ్డం లింగారెడ్డి, కొత్తపలి రాజేంధర్, కొతుపల్లి రాజరెడ్డి, కాటిపెల్లి నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆందోళనలకు సింగరేణి కార్మిక వర్గం సిద్ధం కావాలి

## - సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.

జెబిసిసిఐ 11వ వేతన ఒప్పందం కోసం సింగరేణి కార్మిక వర్గం ఆందోళనలకు సిద్ధం కావాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ గనిపై యూనియన్ గేట్ మీటింగ్ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెబిసిసిఐ 11వ వేతన ఒప్పందం విషయంలో జాప్యానికి కోల్ ఇండియా



యాజమాన్యం మొండిగా వ్యవహరించడమే కారణమని అన్నారు. బొగ్గు గని కార్మికుల వేతన సవరణకు ఆందోళన కార్యక్రమాలకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బొగ్గు గని కార్మికుల నిరసనలతో ప్రభుత్వం, యాజమాన్యం దిగివచ్చే విధంగా ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఏరియా ఉపాధ్యక్షులు ఆకుల హరీశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర ఉపాధ్యక్షులు వై.సారంగపాణి, ఫిట్ కార్యదర్శి తాట్ల లక్ష్మయ్య, సంగాని సాంబయ్య, రాపోలు వజ్రవేణు, సిరిపురం నర్సయ్య, వై.కోటయ్య, మాదాసు రవీందర్, బి.నారాయణ, ఎర్రవెల్లి రమేష్, రాయి సారయ్య, ఆరెల్లి శ్రీకాంత్, వెంకట రాజ ం తదితరులున్నారు.




## తడి,పోడి చెత్తను మున్సిపల్ వాహనలకు అందించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



తడి,పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు.స్వచ్ఛ సర్వేక్షణ్ 2023,సఫాయి మిత్ర సురక్షిత్ షెహర్ ర్యాలీని అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘట్‌వరకు మున్సిపల్ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సంద ర్భంగా చైర్‌పర్సన్ జిందం కళ మాట్లాడుతూ చెత్తను అరు బయట పడవేయడం వలన కాల్చడం పర్యావరణానికి హాని కలిగించడం జరుగుతుందని అన్నారు.సిరిసిల్ల పట్టణంలో పాస్టిక్ నిషెదించడం జరిగిందన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను శాలువతో సత్క రించారు. సపాయి కార్మికులకు డెస్‌లను అందించారు.స్వచ్ఛ సర్వేక్షణ్, సపాయి మిత్ర సురక్షిత్ షహర పోస్టర్‌లను అవిష్కరించారు.టాయిలెట్ 2.0 పోస్టర్‌ను అవిష్క రంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,కౌన్సిలర్లు, టౌన్‌ప్లానింగ్ అన్సా రి,నవీన్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యాధికారి అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కోత, కుట్టు లేని నో స్కాల్పేల్ వ్యాసేక్టమీ (ఎన్ఎస్వి) ఆపరేషన్ ఎంతో సులువు, సురక్షితమైందని తెలిపారు. కేవలం ఐదు నిమిషాల్లో ఈ ఆపరేషన్ చేయబడుతుందని, దీని వలన శరీర పటుత్వానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని, దాంపత్య జీవితానికి ఎలాంటి ఆటంకం కలగదని తెలిపారు. నో స్కాల్పేల్ వ్యాసేక్టమీ చేయించుకున్న వారికి 1100 రూపాయలు, ప్రోత్స మించిన వారికి 200 రూపాయలు ప్రభుత్వం నుంచి నగదు పారితోషకం అందించబడుతుందని తెలిపారు. మండలంలోని పురుషులు ఈ సాఎ్కల్పేల్ వ్యాసెక్టమీ ఆపరేషన్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహిళా సంఘాల సభ్యులకు అవగాహన

రామడుగు ప్రభాతవార్త:



గత నెల 25 నుండి డిసెంబర్ 23 వరకు జరిగే మహిళా మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని శ్రీరామ మండలసమాఖ్య ఆద్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అథితులుగా తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడిఒ ఎన్ఆర్ మల్హోత్రా, రామడుగు ఎస్సై కె. అంజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ బాల్య వివాహాలు సామాజిక వివక్షత ఆడ పిల్లల పుట్టుకపై అపోహాలు, గృహహింస, ఉచిత మహిళలపై జరిగే హింస లైంగిక నేరాల నుండి బాలల రక్షణ ఫోక్స్ చట్టం తదితర అంశాలపై మహిళా సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, శ్రీనివాస్, ప్రవీణ్, ఎపిఎం ప్రభాకర్, మహిళా సంఘాల లీడర్లు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాందీ జన్మదిన వేడుకలు

రామడుగు ప్రభాతవార్త:



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అద్యక్షురాలు సోనియాగాందీ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ మాజీ అద్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో సోనియాగాందీ చేసిన కృషి ఎప్పటికి తెలంగాణ ప్రజలు మరువలేరని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అద్యక్షులు అసీఫ్, బిసి సెల్ అద్యక్షులు కడారి రాయుడు, చంద్రయ్య, నీలంలక్ష్మణ్, రాయనర్సు, రాయమల్లు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జవ్వాజి అజయ్, రాజు, కర్రె శ్రీనివాస్, బాబా, తదితరులు పాల్గోన్నారు.

## పేదలకు అండగా సీఎం సహాయ నిధి

### -టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సతీష్‌గౌడ్

కోనరావుపేట,ప్రభాతవార్త



నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి నిలుస్తుందనీ టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సతీష్‌గౌడ్ అన్నారు.శుక్రవారం కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆరోగ్య తెలంగాణ ఉండాలనే ఉద్దేశ్యంతోనే సీఎం కేసీఆర్ ఆ దిశగా అడుగులు వేశారని అన్నారు. ఖరీదైనా వైద్యం చేయించుకోలేని వారికి అండగా సీఎం సహాయ నిధి నిలుస్తుందని అన్నారు. అందులో భాగంగా పులి అనసూయకి రూ.60 వేల చెక్కును, కల్లూరి లింగవ్వకు రూ.5 వేల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. ఈ నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు, జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ తుమ్మల యమునా,నాయకులు మహేష్,బుర్ర పవన్,లక్ష్మిరాజం,నర్సయ్య,శ్రీనివాస్, వెంకటేశం,ముత్తయ్యలు ఉన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో అమ్మ సోనియా పేరు మీద పూజా అర్చన కార్యక్రమాలను నిర్వహించి ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ అని, వారి వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైనదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశ వ్యాప్తంగా రైతులకు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకాలన్నీ నిరంతరం కొనసాగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోడం శ్రీనివాస్, మంకు ఐలయ్య, గూడెపు ఓదెలు, రామకృష్ణ, పైడిపల్లి దేవన్న, సింగిరెడ్డి గోపాల్, ముడెడ్ల మహేందర్, భోగం సాయిరాం, జక్కు కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు వంశీ, శివ, సాయికుమార్, ఎన్ఎస్‌యూఐ నాయకులు చతల్ల మధు, రౌతు రాజు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంది జన్మదిన వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలో సోనియ గాంధి జన్మదిన వేడుకలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారయణ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియ గాంధి అని అన్నారు. దేశ ప్రధానిగా మూడు సార్లు అవకాశం వచ్చిన ప్రధానిగా పదవిని స్వీకరించని నాయకురాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,అకునూరి బాల్‌రాజ్,సూర దేవరాజ్,కాముని వనిత,మంగ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి స్లాబ్ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని ఆబాది జమ్మికుంట 14వ వార్డులో పోచమ్మ గుడి పునర్నిర్మాణం పనులలో భాగంగా శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు స్లాబ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, పాతకాల రమేష్, భోగం సుగుణ, దయ్యాల శ్రీనివాస్, నాయకులు భోగం వెంకటేష్, వార్డు నాయకులు వార్డు ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

# నిద్రపోతున్న నిఘా నేత్రాలు

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీసీ కెమెరాలకు సుస్తి
- అలంకార ప్రాయంగా ఉన్న కెమెరాలు, మానిటర్
- మరమ్మతులకు ఉపక్రమించని ఉన్నతాధికారులు






**కోనరావుపేట,ప్రభాతవార్త:** రోగులకు మెరుగైనా వైద్య సేవలందించడంతో పాటు అందుబాటులో ఉండి, సేవల్లో పారదర్శకత ఉండేలా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీసీ కెమెరాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కాగా అధికారుల నిర్లక్ష్యానికి కాస్త సీసీ కెమెరాలకు సుస్తి చేసింది. దీంతో ఆవికాస్త పని చేయకుండా నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మరిన్ని సేవలందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా, రోగులకు మరింతా నమ్మకం కలిగేలా చర్యలకు వైద్యఆరోగ్య శాఖ పూనుకుంది. కొన్ని ఆస్పత్రుల్లో వైద్యుల పై ఫిర్యాదులు అందడంతో ప్రతి ఆరోగ్య కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. కానీ కోనరావుపేట మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గతంలోనే సీసీ కెమెరాలు ఉన్నవి.వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో కెమెరాలు పని చేయడం లేదు. ఒక్క పక్కా కొత్తగా ఆరోగ్య శాఖ సీసీ కెమెరాలను మిగితా కేంద్రాల్లో ఏర్పాటు చేస్తుండగా, ఉన్న కెమెరాలు కాస్త పని చేయడం లేదు. ఈ కెమెరాల ద్వారా ఆరోగ్య శాఖ జిల్లా కేంద్రంతో పాటు రాష్ట్ర కార్యాలయానికి అనుసంధానం చేశారు. వీటి ద్వారా కేంద్రాల్లో జరుగుతున్న వైద్య సేవల పై నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. దీంతో స్థానికులు ఆస్పత్రి పై మరింతా నమ్మకం పెరిగేందుకు వీలుటుంది.కోవిడ్ కారణంగా చాలా మంది ఆర్థికంగా చిన్నభిన్నమై పోయారు. ఏదైనా జబ్బు చేస్తే ప్రైవేట్‌కు వెళ్లకుండా, ప్రభుత్వ ఆస్పత్రి వైపు చూస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండడంతో ప్రజలు అధిక సంఖ్యలో వస్తున్నారు. కరోనా మహమ్మారి పోయిన తరువాత ఆరోగ్య కేంద్రంలో ఓపీ కాస్త గణనీయంగా పెరిగింది. నిత్యం ఆస్పత్రిలో రోగులతో కిటకిటలాడుతుంది. ఈ సందర్భంగా రోగులకు వైద్యులు మరింత అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో సీసీ కెమెరాల ఏర్పాటు చేశారు. ఆరోగ్య కేంద్రంలో మూడు సీసీ కెమెరాల ఏర్పాటు చేయగా, ఒక్కటి కూడా పని చేయడం లేదు. ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా కేంద్రంలో వైద్యులు, సిబ్బంది, విధులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల పర్యవేక్షించేందుకు డీఎంహెచ్‌వో కార్యాలయానికి అనుసంధానం చేశారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు,సిబ్బందికి బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేసేందుకు వైద్యశాఖ సన్నహాలు చేస్తోంది.

### త్వరలోనే మరమ్మతులు చేపడతాం..

**- మోహన్ కృష్ణ, మండల వైద్యాధికారి కోనరావుపేట**

ఆరోగ్యకేంద్రంలో సీసీ కెమెరాలు కొద్ది రోజులుగా పని చేయడం లేదు. త్వరలోనే వాటికి మరమ్మతులు చేపట్టి,పని చేసేలా చర్యలు తీసుకుంటాం. రోగులకు మరింతా వైద్య సేవలందించేందుకు, సిబ్బంది అందుబాటులో ఉండేలా సీసీ కెమెరాలు దోహదపడుతాయి. గతంలో కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయగా, కొత్తగా ప్రతి పీహెచ్‌సీల్లో సీసీ కెమెరాలు ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసింది. స్థానిక రోగులకు అన్ని వైద్య సేవలందిస్తున్నాం. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

# తెలంగాణలో వచ్చేది భాజాపా ప్రభుత్వమే

- 70 సీట్లు సాధించి కాషాయ జెండా ఎగురవేస్తాం
- భాజాపా జాతీయ నాయకుడు డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని ఆ పార్టీ జాతీయ స్థాయి నాయకుడు, పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి అన్నారు. గుజరాత్ ఎన్నికల ఫలితాలను తెలంగాణ ప్రజలు లైన్ మోడల్‌గా తీసుకొని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తారని వర్ణించారు. ఆయన శుక్రవారం నాడు వార్త విలేఖరితో మాట్లాడారు. తెలంగాణలో కుటుంబ పాలనను అంతమొందించి నిజమైన ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి కాషాయ కమల నాధులు కంకణబద్ధులై ఉన్నారని తెలిపారు. నిప్పులాంటి నిజాలను బయట పెట్టి, దోపిడీ దారులను జైళ్లకు పంపిస్తారని ఆయన జోష్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం పరిపాలనలో భాగస్వామ్యులై కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను దోపిడీ చేసి లిక్కర స్కాంలో కూరుకుపోయిందని తీవ్రంగా



ఆరోపించారు. టిఆర్ఎస్ మంత్రుల ఆస్తులపై ఐటి సోదాలు, ఇడి నోటీసులు నిరంతరం కొనసాగుతున్నాయని ఆయన ఎద్దేవ చేశారు. టిఆర్ఎస్ నాయకులకు ఐటి సోదాల విషయం, ఇడి నోటీసుల జవాబులు రాయడమే వారికి సమయం సరిపోతుందని ఆయన ఎద్దేవ చేశారు. వచ్చే ఎన్నికల్లో కమలనాథులను తెలంగాణ వాధులు ఆహ్వానిస్తున్నారని, 70కి పైగా సీట్లను సాధించిన తెలంగాణను బిజెపి వశం చేసుకొని నిజాయితీ పరిపాలనను కొనసాగిస్తుందని ఆయన చెప్పారు.

# ఈజీఎస్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారి

- జిల్లా అంబుడ్స్ మెన్ లక్ష్మీనారాయణ



**మానకొండూర్, ప్రభాతవార్త :** మహాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కూలీలు తమ సమస్యలను నేరుగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్త అంబుడ్స్ మెన్ ఆడెపు లక్ష్మీనారాయణ ఈజీఎస్ కూలీలకు సూచించారు. శుక్రవారం మానకొండూర్ మండలంలోని కొండపల్కల గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కొండపల్కల గ్రామంలోని ఉపాధిహామీ పనులను ఈజీఎస్ 7రిజీష్టర్లను, గ్రామంలోని క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతివనం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలు తమకు గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి సమస్య ఉన్న జిల్లా గ్రామీణ అభివృద్ధి కార్యాలయంలో నేరుగా వచ్చి ఫిర్యాదులు చేయవచ్చని, తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి యండి.హనీఫ్, అసిస్టెంట్ చల్ల సంపత్, ఉపాధిహామీ కూలీలు తదితరులు ఉన్నారు.

# డాక్టరేట్ పొందిన వ్యక్తికి మంత్రి అభినందనలు



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** డాక్టరేట్ పొందిన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావ ుపేట మండలంలోని దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బొంది రమేష్‌ను రాష్ట్ర మంత్రి కేటిఆర్ అభినందించారు. రమేష్ ఉస్మానియా యునివర్సిటీ నుండి పాలనశాస్త్రంలో మున్సిపల్ అడి మ్నిస్ట్రేటీవ్ విభాగంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేటీవ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ఏ స్టడీ ఆఫ్ సివిక్ సరీ ్వసెస్ ఇన్ నిజామాబాద్ డిస్టిక్ అనే అంశంలో పరిశోధనకు గాను డాక్టరేట్ పొందారు. పరిశోధనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకొని కేటిఆర్ ప్రగతిభవన్‌లో ప్రత్యేకంగా అభినందించారు. కేటిఆర్‌ను కలిసిన వారిలో నాగంపేట గ్రామ మాజీ సర్పంచ్ దోమకొండ ఎల్లం, ఉపసర్పంచ్ బోధన్ శంకర్‌గౌడ్, గడ్డి స్వామి, కార్తీక్, కృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని శుక్రవారం మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా, ఆలయ అధికారులు శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

# నూతన ఐడిఓసి నుంచే అన్ని ప్రభుత్వ శాఖల కార్యకలాపాలు

- అన్ని ప్రభుత్వ శాఖలు ఐడిఓసి కీ షిఫ్ట్ కావాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి ఆదేశం




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఇక నుంచి నూతన ఐడివోసి నుంచే అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా కార్యాలయాల కార్యకలాపాలు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ గుగులోతు రవి అన్నారు.శుక్రవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్,జిల్లా అదనపు కలెక్టర్లు,మంద మకరంద్,బిఎస్ లతలతో కలిసి సమావేశమయ్యారు.అన్ని ప్రభుత్వ శాఖలు ఒకే వేదికగా ప్రజలకు సులభంగా,వేగంగా సేవలు అందేలా చూడాలన్న ఉద్దేశ్యంతో ఐడివోసి లను నిర్మించినందున ప్రభుత్వ శాఖలు తమకు ఐడివోసిలో కేటాయించిన గదులకు పాత కార్యాలయాల నుండి సామాగ్రి,దస్త్రాలను వెంటనే తరలించాలని చెప్పారు.అధునాతన హంగులు,సౌకర్యాలతో నిర్మించిన నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంను ఎప్పుడూ క్లీన్‌గా ఉండేలా అధికారులు సహకరించాలని అన్నారు.టి-ఫైబర్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.స్టోర్ రూంల కోసం అదనంగా గదులు కావాలనుకుంటే ఐడివోసి బయట ఉన్న ప్రభుత్వ భవనాలలో గదులను కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.వచ్చే ప్రజావాణి కార్యక్రమంను కూడా నూతన ఐడివోసి లోనే నిర్వహిస్తామని చెప్పారు.



# ఏపీ,తెలంగాణ కలవాలనడం బిజెపి కుట్ర

**- సజ్జల రామ కృష్ణారెడ్డిపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఫైర్**

**- కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్సీ జోస్యం**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఏపీ,తెలంగాణలు మళ్లీ కలవాలని ఏపి ప్రభుత్వ సలహాదారు,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడడం సరైన పద్ధతి కాదని దీనివెనుక బిజెపి కుట్ర ఉందని మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నేత,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఫైర్ అయ్యారు.శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు జగిత్యాల ఇందిరా భవన్‌లో కేక్‌కట్ చేసి ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. ప్రధాని నరేంద్రమోడీ,ఏపి సిఎం జగన్ మోహన్‌రెడ్డి మధ్య తండ్రి, కొడుకుల అనుబంధమని చెబుతున్న ఆ పార్టీ నాయకులు రాష్ట్రాభివృద్ధికి నిధుల కోసం కేంద్ర ప్రభుత్వంతో ఎందుకు కొట్లాడడం లేదని సిఎం జగన్‌ను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రశ్నించారు.రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హక్కులు పొందకపోవడం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఫల్యమేనని ఎమ్మెల్సీ ఆరోపించారు.పునర్విభజన చట్టంలోని హక్కులు కల్పించకుండా ఇరు రాష్ట్రాలపై బిజెపి ప్రభుత్వం వివక్ష చూపుతోందని విమర్శించారు.జగన్‌కు అధికారం శాశ్వతం కాదని హితవు పలికారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జీవన్‌రెడ్డి జోస్యం చెప్పారు.అందుకు కాంగ్రెస్ శ్రేణులు సమయాత్తం కావాలని పిలవునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలు రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు అందాయని జీవన్‌రెడ్డి గుర్తు చేశారు.

**తెలంగాణ దేవత సోనియాగాంధీ : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

యువకుల ఆత్మ బలిదానాలకు ముగింపు పలకాలని భావించి తెలంగాణ దశాబ్దాల కల నెరవేర్చిన సోనియా గాంధీ తెలంగాణ దేవత అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కొనియాడారు. తెలంగాణకు దశ,దిశ సోనియా గాంధీ అని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసిన మహనీయురాలు సోనియాగాంధీ అని పేర్కొన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు.రెండు సార్లు ప్రధానమంత్రి పదవి అవకాశం వచ్చిన దాన్ని తృనప్రాయంగా భావించి ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌ను ప్రధానిని చేసి పదవి త్యాగం చేసిన ఘనత సోనియాగాంధీ అని ఆమె త్యాగ నిరతిని కొనియాడారు. గ్రామీణ నిరుపేదల కోసం ఉపాధి హామీ పథకం,సమాచార హక్కు,విద్య హక్కు చట్టాలను తీసుకురావడంలో సోనియాగాంధీ ప్రత్యేక చొరవచూపారని చెప్పారు.మహిళలపై ఆర్థిక భారం పడకుండా సిలిండర్‌పై రాయితీ కల్పించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు.క్రూడాయిల్ దర వందపై చిలుకు ధర ఉన్నప్పటికీ పెట్రోల్,డీజిల్ ధరలను పెంచలేదని,ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ బ్యారేల్ ధర 85 ఉంటే డీజిల్,పెట్రోల్ ధరలు బిజెపి ప్రభుత్వం దించకపోగా వంద దాటించిందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్,పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్,మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కళ్లెపల్లి దుర్గయ్య,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు,కౌన్సిలర్ నక్క జీవన్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మన్సూర్, నాయకులు బండ భాస్కర్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేందర్, పుప్పాల అశోక్,రేవల్లె హరికృష్ణ,అల్లాల సరిత,పులిరామ్, కొండ్ర జగన్, అల్లాల రమేష్‌రావు,చిల్ల అంజన్న,బీరం రాజేశ్,మున్నా,లైశెట్టి విజయ్, చిట్ల లత, రజినీకాంత్, మహిపాల్, తాజోద్దిన్, ప్రభాకర్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తెలంగాణది గొప్ప చరిత్ర

**- విద్యారంగ పరిరక్షణకు మహా ఉద్యమం**

**- శక్తివంతమైన భారతదేశ నిర్మాణంలో విద్యార్థులదే కీలకపాత్ర**

**- ఏబీవీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యజ్ఞవాల్క శుక్ల**

**- అట్టహాసంగా ప్రారంభమైన ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** దేశంలోనే తెలంగాణకు గొప్ప చరిత్ర ఉన్నదని,రాష్ట్రంలో విద్యారంగ పరిరక్షణకు మహాఉద్యమాన్ని నిర్మించాలని ఏబీవీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యజ్ఞవాల్క శుక్ల అన్నారు.41వ రాష్ట్ర మహాసభలు జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాల రామన్న గోపన్న ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఏబీవీపి రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు డా.శంకర్,ప్రవీణ్‌రెడ్డిలు,ఏబీవిపి పతాకాన్ని ఆవిష్కరించి సభలను ప్రారంభించారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా ఏబీవీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యజ్ఞవాల్క శుక్ల,మను యూనివర్సిటీ వైస్ చాన్సర్ పద్మభూషణ్ శ్రీయం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి యజ్ఞవాల్క శుక్ల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గొప్ప చరిత్ర ఉందన్నారు.విదేశి సిద్ధాంతంతో ప్రభావితమై తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధిస్తామనే భ్రమతో ఎంతోమంది విద్యార్థుల,యువకుల జీవితాలను నాశనం చేసిన నక్సలైట్లను ఈ గడ్డ నుండి తరిమివేసిన చరిత్ర తెలంగాణ యువతదని అన్నారు.జగిత్యాల ప్రాంతంలో జాతీయవాద సిద్ధాంతం కోసం ప్రాణాలర్పించిన రామన్న,గోపన్న,జితేంధర్ అన్న,మధుసూధన్‌గౌడ్ లాంటివారు పుట్టిన ఈ గడ్డ ఏబీవీపీ పవిత్ర తీర్థస్థలం లాంటిదని అన్నారు.ఇలాంటి ప్రాంతంలో ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు.స్వాతంత్ర్య అనంతరం జాతీయ జెండా కోసం ప్రాణాలర్పించిన ఏకైక వ్యక్తి కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు సామ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమన్నారు.50 లక్షలకు పైగా సభ్యులతో అన్ని యూనివర్సిటీల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని అన్నారు.ఏబీవిపి ఉద్యమాల ఫలితంగా విద్యారంగంలో, సామాజిక రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏబీవీపీ ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించబడతాయని,నిరుద్యోగం ఉండదని భావిస్తే అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ తన నియంతృత్వ పాలనతో రాష్ట్రంలో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశాడన్నారు. ఒక్క పోలీస్ ఉద్యోగాలు తప్ప ఏ ఉద్యోగ నియామకాన్ని కూడా చేపట్టలేదన్నారు.భారతీయ విలువలతో కూడిన జాతీయ విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తే తెలంగాణ రాష్ట్రంలో జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం లేదని మండిపడ్డారు.తెలంగాణలో విద్యారంగ సమస్యల పరిష్కారం,ఉద్యోగ నియామకాలు,జాతీయ విద్యా విధానం అమలు కోసం రాష్ట్ర మహాసభల్లో ఉద్యమ కార్యచరణను రూపొందించాలని పిలుపునిచ్చారు.దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న పిఎఫ్ఐ లాంటి మతోన్మాద ఉగ్రవాద సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.భారత్‌ను శక్తివంతంగా తీర్చిదిద్ది విశ్వ గురువుగా ప్రపంచం ముందు నిలబెట్టడంలో విద్యార్థి పరిషత్ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత శ్రీయం మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలని, అతి పురాతనమైన భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపా డుకోవాలని కోరారు.మూడు రోజులపాటు జరగనున్న ఈ మహాసభల్లో రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 1100 మంది విద్యార్థి నాయకులు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవిపి పూర్వ రాష్ట్ర అధ్యక్షులు డా.శంకర్,రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ, స్వాగత సమితి అధ్యక్షులు వాసం శివప్రసాద్,కార్యదర్శి మ్యాన మహేష్, సౌమ్య పాల్గొన్నారు.






# అగ్ని ప్రమాదాల నివారణపై ట్రినిటీ సిబిఎస్సీ విద్యార్థులకు అవగాహన



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఆందోళనకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి ఫైర్ ఆఫీసర్ దేవనంది శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై ట్రినిటి సిబిఎస్సీ విద్యార్థులకు అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి హాజరయ్యారు. గ్యాస్ సిలిండ్ ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు చేసి చూపించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన డ్రై కెమికల్ పౌడర్ సిలిండర్ ఎలా ఉపయోగించాలన్న విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్న మాల, సిబ్బంది ఉన్నారు.

## జెఎన్‌టియు హాకీ జట్టుకు ఎంపికైన వాగేశ్వరి విద్యార్థి



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ సివిల్ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎండి. అవన్ ఉల్ వహాబ్ ఈనెల 21 నుండి 16 వరకు జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హాకీ చాంపియన్ 2022 బాలుర విభాగంలో జెఎన్‌టియు హైదరాబాద్ హాకీ జట్టుకు మెంబర్‌గా ఎంపికైనట్లుగా కళాశాల జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాస్ విద్యార్థికి ప్రైజ్‌మనీ అందజేసి అభినందించారు. ఈ టోర్నీ బెంగళూర్ యూనివర్సిటీలో జరగుతున్నట్లు తెలిపారు.

# నేడు జోగాపూర్‌లో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామ సర్పంచి మ్యాకల పర్శరాములు, ప్రతిమ ఫౌండేషన్ వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా స్థోమత లేని బీద, బడుగు, బలహీన వర్గాల వారికి అత్యున్నత వైద్య సేవలు అత్యాధునిక డయాగ్నోస్టిక్ సేవలను వారి గ్రామంలోనే అందించే విధంగా పనిచేయటం ఈ ప్రతిమ సంచార ఆరోగ్య రథం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతిమ సంచార ఆరోగ్య రథం ద్వారా ప్రతి గ్రామంలో బిపి, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు, వివిధ రకాలైన క్యాన్సర్ ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల వల్ల వల్ల బాధపడుతున్న వారిని ముందగానే గుర్తించి ఆ వ్యాధుల తీవ్రతను బట్టి తగిన సలహాలు, సూచనలు మెరుగైన వైద్య సేవలను ఎక్స్-రే, ఎలక్ట్రోకార్డియోగ్రామ్, కార్డియాక్ ప్రొఫైల్, మమ్మోగ్రఫీ, మినీ లాబోరేటరి ఈ క్యాంపు ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా మహిళలకు యుక్త వయస్స బాలికలకు 3 నెలలకు సరిపడా ప్యాడ్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రముఖ రేడియాలజిస్టు చెన్నమనేని వికాస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. హెల్త్ క్యాంపులో స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తారు. వారిలో ఎవరికైన తదుపరి వైద్య సేవలు అవసరమైతే ప్రతిమ హాస్పిటల్, నగునూర్ కరీంనగర్‌కు రిఫర్ చేస్తామన్నారు. ఈ మెగా క్యాంపును విచ్చేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం రూ. 48.44 లక్షలు

**ధర్మపురి, ప్రభాతవార్త :**



ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించగా రూ. 48, 44,963లు ఆదాయం లభించింది. సెప్టెంబర్ 7, 2022 నుండి డిసెంబర్ 9, 2022 వరకు 94 రోజులకు గాను ఇట్టి హుండీ ఆదాయం లభించింది. అలాగే మిశ్రమ బంగారం 72 గ్రాములు, మిశ్రమ వెండి 6 కిలోల 280 గ్రాములు సమకూరాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయశాఖ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఇందారపు రామయ్య, అభివృద్ధి కమిటీ సభ్యులు సూపరిండెంట్ కిరణ్, అర్చకులు, వేదపండితులు, స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తలనీలాలు టికెట్‌ల పెంపు

**వేములవాడ, ప్రభాతవార్త :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో తలనీలాల టికెట్ల ధర పెంచుతూ దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయంలో పుట్టువెంట్రుకల టికెట్టు ధర రూ.251తో టికెట్లు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 11గంటల లోపు అందుబాటులో ఉంటాయి. అలాగే ఆలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి ఉదయం 6.30ని.ల నుండి 11 గంటలవరకు అభిషేకం కొరకు టికెట్టు ధర రూ.251, వేదోక్త ఆశీర్వచనం టికెట్టు రూ.1000గా నిర్ణయించినట్లు తెలిపారు. ఇట్టి టికెట్లు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సమాచార కేంద్ర విభాగం(పిఆర్‌వో కార్యాలయంనందు) లభిస్తుందని తెలిపారు.

## సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**గంభీరావుపేట, ప్రభాతవార్త :**

గంభీరావుపేట మండల కేంద్రంలో మాజీ అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంభీరావుపేటలోని గాంధీచౌక్‌లో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం హమీద్ మాట్లాడుతూ స్వరాష్ట్రం ఎప్పటికీ ఒక కలలాగే మిగిలిపోయిన యావత్ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజానీకం సుందర స్వప్నం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన త్యాగశీలి, ప్రజల కోసం పదవులను తృణప్రాయంగా వదిలిన త్యాగమూర్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర సమితి కేవలం తన కుటుంబ పాలన కొనసాగిస్తూ మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చిందని, అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పర్శరాములు, సీనియర్ నాయకులు లచ్చయ్య, ఈడబోయిన ప్రభాకర్, రాఘవేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పంతం సురేష్, గంభీరావుపేట గ్రామశాఖ అధ్యక్షులు పాపగారి రాజు, లింగన్నపేట గ్రామశాఖ అధ్యక్షులు జోగు సురేష్, మహేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర కేక్ కట్‌చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు రామస్వామి, జడ్పీటీసీ నాగం కుమార్‌లు మాట్లాడుతూ సోనియాగాంధీ భగవంతుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. దేశ ప్రజలకు ఆమె సేవలు అందించే విధంగా శక్తిని



అందివ్వాలని ఆకాంక్షించారు. 60 ఏళ్ల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియాగాంధీదే అని కొనియాడారు. ప్రతీ ఒక్కరికీ పని కల్పించాలనే ఉద్దేశంతో ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆమెదేనన్నారు. ప్రతి పౌరుడు వారి ప్రాథమిక అవగాహన కోసం సమాచార హక్కు చట్టం 2005లో తీసుకురావడం జరిగిందన్నారు. అదేవిధంగా అధికారాన్ని ఆశించకుండా అనునిత్యం దేశ ప్రజల శ్రేయస్సు కోసం తపించే మహిళా నేతగా దేశ ప్రజల మన న్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముకుందరెడ్డి, లింగారెడ్డి, అంచ రాంరెడ్డి, గొట్టె ప్రభాకర్, పులి సత్యం, మ్యాకల గణేష్, ఎగోలపు శ్రీను, బాణాల రవీందర్‌రెడ్డి, కటకం మల్లేశం, ముస్కు పద్మ, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు జోగాపూర్‌లో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామ సర్పంచి మ్యాకల పర్శరాములు, ప్రతిమ ఫౌండేషన్ వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా స్థోమత లేని బీద, బడుగు, బలహీన వర్గాల వారికి అత్యున్నత వైద్య సేవలు అత్యాధునిక డయాగ్నోస్టిక్ సేవలను వారి గ్రామంలోనే అందించే విధంగా పనిచేయటం ఈ ప్రతిమ సంచార ఆరోగ్య రథం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతిమ సంచార ఆరోగ్య రథం ద్వారా ప్రతి గ్రామంలో బిపి, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు, వివిధ రకాలైన క్యాన్సర్ ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల వల్ల వల్ల బాధపడుతున్న వారిని ముందగానే గుర్తించి ఆ వ్యాధుల తీవ్రతను బట్టి తగిన సలహాలు, సూచనలు మెరుగైన వైద్య సేవలను ఎక్స్-రే, ఎలక్ట్రోకార్డియోగ్రామ్, కార్డియాక్ ప్రొఫైల్, మమ్మోగ్రఫీ, మినీ లాబోరేటరి ఈ క్యాంపు ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా మహిళలకు యుక్త వయస్స బాలికలకు 3 నెలలకు సరిపడా ప్యాడ్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రముఖ రేడియాలజిస్టు చెన్నమనేని వికాస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. హెల్త్ క్యాంపులో స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తారు. వారిలో ఎవరికైన తదుపరి వైద్య సేవలు అవసరమైతే ప్రతిమ హాస్పిటల్, నగునూర్ కరీంనగర్‌కు రిఫర్ చేస్తామన్నారు. ఈ మెగా క్యాంపును విచ్చేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించాలి

**- కాంగ్రెస్‌నేత ఆది శ్రీనివాస్**

**చందుర్తి, ప్రభాతవార్త :**



రాబోయే సెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను గెలిపించాలని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచారి ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్య ంలో జరగబోయే సెస్ ఎన్నికల కోసం శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. సెస్ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసే పార్టీ అభ్యర్థి విజయానికి కృషిచేయాలన్నారు. మండలంలోని ముఖ్య నాయకులతో మాట్లాడి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సెస్ ఎన్నికలలో పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులు పేర్లను అందజేశారు. డైరెక్టర్‌గా పోటీ చేయడానికి మాజీ సింగిల్విండో చైర్మన్లు అంచ రాంరెడ్డి, ముస్కు ముకుందరెడ్డి, నాయకులు బాణాల రవీందర్‌రెడ్డి, పులి సత్యం, బొజ్జ మల్లేశం, ఎగోలం శ్రీనివాస్ తమ పేర్లను అందజేశారు. ఒకటి రెండు రోజుల్లో అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పైస్థాయి అధికారిని విడిచి కింది స్థాయి అధికారిపై చర్యలా...



**- జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మునిగెల రాజు**

**- మండల ఎంపీవో తీరుపై భగ్గుమన్న మునిగెల రాజు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

పైస్థాయి అధికారిని విడిచి, కిందిస్థాయి అధికారిపై చర్యలా అంటూ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మునిగెల రాజు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల ఎంపీవో తీరుపై రాజు భగ్గుమన్నారు. గతంలో పనిచేసిన సెక్రటరీకి ఈ సమస్యతో సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఎంపివోపై చర్యలు తీసుకోక కిందిస్థాయి ఉద్యోగిపై చర్యలు సిగ్గుచేటు అన్నారు. ఎంపివోను కాపాడటంలో కొందరు నాయకులు శ్రమిస్తున్నారని అన్నారు. సరైన పద్ధతిలో చర్యలు తీసుకోకుంటే తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**రుద్రంగి, ప్రభాతవార్త :**

రుద్రంగిలోని స్థానిక ఇందిరాగాంధీ విగ్రహం వద్ద తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామ మోహన్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, తర్రె లింగం, పల్లి గంగాధర్, దాసు, వార్డు మెంబరుల మనోజ్, అభిలాష్, గుగ్గిల్ల వెంకటేష్, గండి నారాయణ, యాదగిరి, గణేష్, సనుగుల గంగాధర్, దాసు, ధర్నా మల్లేశం, ఎర్రం అరవింద్, ధర్నా మల్లేశం, పూదరి మైపాల్, పొద్దుపొడుపు రాజారెడ్డి, పొద్దుపొడుపు గంగాధర్, పర్శయ్య, దయ్యాల నర్సయ్య, అక్కెనపల్లి నర్సయ్య, బండపెల్లి నర్సయ్య, గోవిందారపు ఏళ్లవ్వ, ద్యావల్ల దిలీప్, బండపెల్లి భూమాగౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని వ్యాపార కేంద్రంగా మార్చొద్దు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ రాజన్న ఆలయాన్ని వ్యాపార కేంద్రంగా మార్చొద్దని విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి గడప కిషోర్‌రావు అన్నారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజన్న ఆలయంలో తలనీలాలు తీసుకుంటే 251 రూపాయలు పెంచడం పేద భక్తులను నిలువు దోపిడీ చేయడమేనని, దేవస్థానానికి ఎక్కువ సంఖ్యలో పేద, మధ్యతరగతి భక్తులే వస్తుంటారు. వారికి కనీస మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయకపోగా వివిధ రూపంలో భక్తులను



పీడించుకోవడం ముమ్మాటికి భక్తుల మనోభావాలు దెబ్బతీయడమేనన్నారు. దేవాలయాన్ని పూర్తిగా వ్యాపార కేంద్రంగా మారుస్తున్నారని, ఇట్టి ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేపడతామని డిమాండ్ చేశారు.

## చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలి

**-- రాష్ట్ర రజక ఎస్సి సాధన సమితి ఉపాధ్యక్షులు గౌరపల్లి లక్ష్మణ్**

మల్యాల, ప్రభాత వార్త:

తెలంగాణ సాధన పోరాట సాయుధ ఉద్యమరాలు చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ) విగ్రహాన్ని ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదని రాష్ట్ర రజక ఎస్సి సాధన సమితి ఉపాధ్యక్షులు గౌరపల్లి లక్ష్మణ్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా సిఎం కేసీఆర్ రజకులకు ఎస్సి జాబితాలో చేరుస్తామన్న హామీ నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఆవిర్భాంతో పాటు ఉద్యమాలకు అడ్డగా ఉన్న తెలంగాణ ప్రాంతంలోని ఉద్యమకారులు, అమరవీరులకు గుర్తింపు చిహ్నంగా విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నా కేసీఆర్ చాకలి ఐలమ్మ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సకల జనుల సమ్మెలో పలు కష్టాలు తెలుసుకున్న కేసీఆర్ తమ కష్టాలను కూడా తెలుసునని కేసీఆర్ ఎన్నోసార్లు తమ డిమాండ్లను పరిష్కరిస్తామని రజక సంక్షేమానికి 450 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారని అలాంటిది ఇంత వరకు హామీ నేరవేర్చలేదని, రజకుల డిమాండ్ల పరిష్కారంలో పట్టించు కోకపోవడం విచాకరమణమన్నారు. ఇప్పటికైనా సిఎం రాష్ట్రంలోని రజకు లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఎస్సి జాబితాలో చేర్చడంతో పాటుగా తాము డిమాండ్ చేస్తున్న వాటిలో 50 ఏళ్ళు దాటిన రజకులందరికి పెన్షన్ సదుపాయంతో పాటుగా వారి ఆరోగ్య రిత్యా ప్రభుత్వం హెల్త్ కార్డులను జారి చేసి రజక సంక్షేమానికి ప్రత్యేకించి రజక ఫెడరేషన్ కూడా ఏర్పాటు చేసి చైర్మన్ నియామకంతో పాటు బడ్జెట్ కూడా సమకూర్చాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.



## అ,ఆ,ఇ,ఈ,ఉ,ఊ లు నేర్పిన గురువు ఆరుట్ల నరహరచార్యులు ఇకలేరు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలోని సుమారు 50 సంవత్సరముల క్రితం నుండి ఆరుట్ల నరహరచార్యులు తన ఇంటి వద్ద ఆనాటి కానుక బల్లలో చిన్న పిల్లలకు అ,ఆ,ఇ,ఈ,ఉ,ఊ లతో ప్రారంభించి 5వ తరగతి వరకు ఎందరో విద్యార్థులకు చదువు నేర్పి, పై చదువులు చదవటానికి ప్రోత్సహించిన గురువు ఆరుట్ల నరహరచార్యులు వీరి వద్ద ఎందరో చదువు నేర్చుకుని కొందరు ఉద్యోగరీత్యా కొందరు వ్యాపార రీత్యా వివిధ పనులలో నిమగ్నమై అభివృద్ధి చెందారు. గురువులు ఆరుట్ల నరహరచార్యులు హన్మకొండ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. వీరి వయసు 83 సంవత్సరాలు వీరి భార్య గోదాదేవి వీరికి ఇద్దరు కుమారులు శ్రీనివాస చార్యులు, నరసింహచార్యులు కుమా ర్తెలు ఐదుగురు ఆండాలు, మాధవి, శేషు, జ్యోతి, స్వాతిలు ఉన్నారు. గురువు ఆరుట్ల నరహరచార్యులు పిల్లలకు విద్యను అభ్యసించడమే కాకు ండా రామాలయంలో పూజారి గా సేవ చేశారు. వీరి దగ్గరికి వచ్చేవారికి పంచాంగం కూడా చూసేవారు. వీరు ఎందరికో విద్య నేర్పిన గురువులు వీరి మరణం పట్ల వీరి శిశువులు, వీరి శ్రేయాభిలాషులు, స్నేహి తులు ఆందోళనకు గుర వుతున్నారు. వీరిఅంత్యక్రియలు వేద పండితుల మధ్య వారి సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు.



## ఘనంగా మాజీ ప్రధాని సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష నేరవేర్చిన తెలంగాణ ప్రదాత మాజీ ప్రధాని సోనియా గాంధీ 76వ జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నిర్వాహక అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ.... 60 ఏళ్ళ తెలంగాణ పోరాటానికి ముగింపు పలికి, ఇచ్చిన మాట కు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి మండల కాంగ్రెస్ పార్టీ తిరిగి పక్షాన శుభాకాంక్షలు తెలుపుతూ భారత ప్రజలకు ఆమె నాయకత్వంలో మరెన్నో సేవలు అవసరమున్నందున, తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, జయపాల్ రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, నల్లగోని వీరయ్య, అడిగొప్పుల సంపత్, శీలం నర్సింహ రెడ్డి, సుకాసి యాదగిరి, ప్రసాద్, కోమల్ రెడ్డి, అజయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## వరల్డ్ బుక్ రికార్డు ఐకాన్ అవార్డు అందుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు

**-- ఉపాధ్యాయురాలికి గుర్తింపు పాఠశాలకే ఘనత....**

మల్యాల, ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా మల్యాల మండలం రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిందీ పండిత్ అనంతుల సదాలక్ష్మి హర్యానాలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ సేవా టాలెంట్‌ను గుర్తించి సుప్రీంకోర్టు జడ్జీతో వరల్డ్ బుక్ రివార్డ్ సర్టిఫికేట్‌తో పాటుగా మెడల్ ఐకాన్ అవార్డును అందుకున్నారు. వరంగల్‌లోని కన్నతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండు నెలల క్రితం సదాలక్ష్మి కీర్తి కిరీటి అవార్డు కూడా దక్కించుకోగా ఈ మేరకు నిర్వాహకులు సదాలక్ష్మి సేవలను గుర్తిస్తూ ప్రతిపాదనలు పంపించగా హర్యానా ప్రభుత్వం సదా లక్ష్మికి స్వామి వివేకానంద ప్రౌడ్ అఫ్ ఐకాన్ అవార్డును కెఎఫ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికేట్స్‌లను కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైనా సుప్రీం కోర్టు జడ్జీ చేతుల మీదుగా అందుకున్నారు.

పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు సదాలక్ష్మి సుప్రీం కోర్టు ద్వారా స్వామి వివేకానంద ప్రౌడ్ ఆఫ్ ఐకాన్ అవార్డుతో పాటు కెఎఫ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికేట్లను మెడల్‌ను పొందడం పట్ల పాఠశాల విద్యా కమిటి అధ్యక్షులు కోరుట్ల రవితో పాటుతో మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు హజరుద్దీన్ పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 72వ జన్మదిన వేడుకలు తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని నల్లగొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... సోనియా గాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాకారం అయ్యిందని అందుకు బహుమతిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తెలంగాణ ప్రజలు సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అలాగే హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ విజయం పట్ల స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.



## ఇద్దరి అంధులకు వెలుగులు ప్రసాదించిన నేత్రదాత నరహరచార్యులు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో ఓదెల నివాసి ఆరుట్ల నరహరాచార్యులు మరణించగా శుక్రవారం సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో యల్.విపి ఐ బ్యాంక్ సతీష్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ బ్యాంక్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సదాశయ ఫౌండేషన్ ఓదెల సభ్యులు డాక్టర్ వేణు, నిఖిల్, సంతోష్, సారంగం, కె. వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు, రాజేంద్ర ప్రసాద్ నేత్రదాతకు జోహార్లు అర్పించి, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య గోదాదేవి కుమారులు శ్రీనివాస ఆచార్యులు, నరసింహాచార్యులు, కూతుర్లు ఆండాలు, మాధవి, శేషు, జ్యోతి, స్వాతి, కుటుంబ సభ్యులకు సహకరించిన గుర్రం సదానందం గౌడ్, (మారుతి) బొల్లం శంకర్‌లకు సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి లకు అభినందలు, ధన్యవాదములు తెలిపారు.



## మల్యాలలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తాలోని సోనియా గుడి వద్ద



శుక్రవారం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కేక్‌ను కత్తిరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి మేడి పల్లి సత్యం, నాయకులు దొంగ ఆనంద రెడ్డి, దారం ఆదిరెడ్డి, మరాఠి లక్ష్మి నారాయణ, కంచర్ల లక్ష్మణాచారి, ముత్యపు శంకర్, వెలమ లక్ష్మారెడ్డి, బోగ రాజలింగం, అంకం భాస్కర్, రమాంజనేయులు, లక్ష్మణ్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్యం పరిశుభ్రతపై అవగాహన

**-- ఎదిగే పిల్లలకు పౌష్టికాహారం చాలా అవసరం**

**-- డాక్టర్ మౌనిక శరత్ బాబు**

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఎదిగే పిల్లలకు పౌష్టికాహారం చాలా అవసరమని జమ్మికుంట ప్రముఖ వైద్యురాలు డాక్టర్ మౌనిక శరత్ బాబు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలినీయం హైస్కూల్‌లో ఆరోగ్యం పరిశుభ్రతపై జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యరాలు డాక్టర్ మౌనిక శరత్ బాబు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. న్యూ మిలినియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు స్కూల్ ప్రిన్సిపాల్ విశ్వనాథ్ రెడ్డి, వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ.... ఎదిగే పిల్లలకు పౌష్టికాహారం అవసరమని అంతేకాకుండా ఆరోగ్యం పట్ల అప్రమత్తత అవసరమని అన్నారు. ముఖ్యంగా ఆహారం తీసుకునేటప్పుడు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, ఎక్కువ శాతం నీరు తాగాలని పౌష్టికహారం తీసుకోవాలని పిల్లలకు సూచించారు. అంతేకాకుండా మనతో పాటు మన పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ విశ్వనాథ రెడ్డి, వరుణ్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, లావణ్య పాల్గొన్నారు.



## తెలంగాణలో కూడా విజయం తథ్యం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



అతి త్వరలో తెలంగాణ కూడా బీజేపీ విజయం తథ్యమని దశరథ అన్నారు. గుజరాత్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎలక్షన్‌లో గురువారం బీజేపీ పార్టీ విజేయ ఢాంకా మోగించడంతో శుక్రవారం తలమడుగు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ గిరిజన మోర్చా అధికార ప్రతినిధి సాకటి దశరథ్, బీజేపీ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా దశరథ మాట్లాడుతూ రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ వస్తుందన్నారు. అనంతరం తలమడుగు నూతన రిపోర్టర్ల కమిటీ ఎన్నుకోబడ్డ సభ్యులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ స్వామి, బీజేవైఎం మండల అధ్యక్షులు కిరణ్, యువజన మోర్చా, మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ధనుంజయ్, దేవన్న, కైలాష్, ఆకాష్, రవి, కాంతారావు, రాజేశ్వర్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని వినతి

జైనథ్, ప్రభాతవార్త:



కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని శుక్రవారం తహసీల్దార్‌కు బీజేపీ కిసాన్ మోర్చా మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 సంవత్సరంలో ఒక లక్ష రూపాయల రుణమాఫీని వడ్డీతో సహా అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా తెలంగాణలో అమలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. లేనిపక్షంలో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జైనథ్ మండల అధ్యక్షులు ఏను రాకేష్‌రెడ్డి, బీజేపీ నాయకులు పుంద్రు అశోక్‌రెడ్డి, రజనాల భూమన్న, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొసుగూడ గ్రామస్తులకు నాగోబా ఆలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

సిరికొండ, ప్రభాతవార్త:



నాగోబా ఆలయ ప్రారంభోత్సవానికి మండలంలోని కొసుగూడ గ్రామస్తులకు ఆదివాసుల ఆరాధ్యదైవం కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెస్రం జగథెస్ పాటేల్, గ్రామపటేల్ రావుజీ, మండల తుడుందెబ్బ అధ్యక్షులు మాదోరావ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్రం నుంచి రావాల్సిన నిధులను తీసుకు రావాలి

### -మున్సిపలన చైర్మన్ జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పట్టణ అభివృద్ధిపై బీజేపీ నేతలు అనవసర విమర్శలు మానుకొని కేంద్రం నుంచి రావాల్సిన నిధులను తీసుకు రావాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ హితవు పలికారు. జిల్లా కేంద్రంలోని తాటిగూడలో 30లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ గతబయటనే పెట్టి వెళ్లిపోవడం జరిగింది.

## తాంసి ప్రభుత్వ కళాశాలను సందర్శించిన బలరాం జాదవ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తాంసి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ సందర్శించారు. బలరాం మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి మంచి మార్కులతో పాస్ అయ్యి ఉన్న శిఖరాలను చేరుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కదం సుదర్శన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అందరం కలిసి ఉందాం.. యాదవ సంఘాన్ని అభివృద్ధి పరుద్దాం

### - యాదవ సంఘం జిల్లా నేత నర్రా నవీన్‌యాదవ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



అందరూ ఐక్యమత్యంగా ఉంటేనే సంఘం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని యాదవ సంఘం జిల్లా నేత నర్ర నవీన్ యాదవ్ అన్నారు. యాదవ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తలమడుగు మండలంలోని కుచ్లాపూర్ గ్రామంలో మండల నాయకులతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా ఎదగాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సంఘం నాయకులు ఆయన సూచించారు. ఆయన వెంట యాదవ సంఘం మండల అధ్యక్షులు మేకల సదాశివ్ యాదవ్, గొర్రెల సహకార సంఘాల మండల అధ్యక్షులు మేకల రవికాంత్ యాదవ్, యాదవ సంఘం నాయకులు సురేందర్ యాదవ్, గీసా మల్లయ్య, పోచన్న, గంగారెడ్డి , వెంకన్న మీసాల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం చెందిన



సందర్భంగా పార్టీ శ్రేణుల సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎంపీపీ రాథోడ్ సజన్ మాట్లాడారు. భారతదేశంలో మార్పు తేవడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమం కోసం ప్రజలకు మంచి చేయడానికి మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కుంట కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్ర పార్టీని సీఎం కేసీఆర్ దేశ రాజకీయాల్లో పిలుపునిస్తూ బీఆర్ఎస్ పార్టీగా ఆమోదం పొందడం పట్ల ఆదిలాబాద్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి భారీగా ర్యాలీ నిర్వహించి టపాసులు పేల్చుతూ నినాదాలతో హోరెత్తించారు. స్థానిక వినాయక చౌక్‌లో కార్యకర్తలు స్వీట్లు పంచుకుంటూ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అజయ్, సయ్యద్ సాజిదోద్దీన్, మహిళా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు స్వరూప, బోడగం మమతా, కౌన్సిలర్ అశోక్‌స్వామి, సంద నర్సింగ్, వెంకన్న, ఎంపీపీ గంగాధర్, ఎంపీపీ గంద్రత్ రమేశ్, నాయకులు మోబిన్, రామ్‌కుమార్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బలరాం జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని పెద్ద బుగ్గారం గ్రామానికి చెందిన జాదవ్ చంద్రశేఖర్ మరణించారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బలరాంతో పాటు ఎక్స్ ఎంపీటీసీ కృష్ణ నాయక్, గట్టు నారాయణ; భీంరావ్, చంపత్, రాథోడ్ నారాయణ, ధనరాజ్, అమ్యానాయక్, రాజేశ్వర్, అంబరాక్, జాదవ్ రాజ్, సహదేవ్, ప్రవీణ్, శ్రీకర్ పాల్గొన్నారు.

## ఘనంగా మహా పడిపూజ

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలో శుక్రవారం అయ్యప్ప స్వాములు మహా పడి పూజను ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాముల ఆటపాటలతో, డప్పు డోలు వాయిద్యాల చప్పుల మధ్య పల్లకి ఊరేగింపు నిర్వహించారు. ఈ పల్లకి ఊరేగింపు లక్ష్మీనారాయణ స్వామి ఆలయం నుంచి ఆంజనేయ స్వామి ఆలయం చుట్టూ తిరిగి పలు వాడవాడలకు తిరిగి సన్నిదానినిక చేరుకొని స్వామివారి పల్లకి ఊరేగింపు తీసుకెళ్లారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆడపడుచులు పిల్లలు యువకులు మంగళహారతులతో అయ్యప్ప స్వామి వారికి హారతి ఇచ్చి శరణు ఘోషతో ముగించారు.

## బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

నేరడిగొండ, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం గతంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్ పవన్ చంద్రకు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. రైతుల శ్రేయస్సు కోసం కేంద్రం చేస్తున్న ఫసల్ బీమా అమలు చేయడం లేదని, వెంటనే ఈ హామీలన్నింటినీ అమలు చేయాలని బీజేపీ నాయకులు హీరాసింగ్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు చెక్‌పెల్లి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి సోలంకి ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాం, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి చుక్కపెల్లి రాములు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి గంగారెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గట్టు నారాయణ, పట్టణ అధ్యక్షులు రాథోడ్ రాజశేఖర్, మండల కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బీమ్‌రావు, సంపత్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్యాన్సర్‌గా గెలిచి- మృత్యు పోరాటంలో ఓడాడు

**- నేలరాలిన నృత్య కళాకారుడు**

**- చిన్నతనంలోనే మంచి డ్యాన్సర్‌గా గుర్తింపు**

**- నిర్మల్ బతుకమ్మ పాటలకు కోరియోగ్రఫి**

**- ధర్మారం గ్రామంలో విషాదం**

*లక్ష్మణచాంద/ ప్రభాతవార్త :*

డ్యాన్సర్‌గా ఎన్నో పోటీలలో పాల్గొని తన ప్రతిభతో మండల ప్రజల జిల్లా ప్రజల హృదయాలను గెలిచిన యువ నృత్య కళాకారుడు మృత్యువుతో 26 రోజులుగా చేసిన పోరాటంలో ఓడిపోయి చివరకు తుదిశ్వాస విడిచిన విషాదకరమైన సంఘటన మండలంలోని ధర్మారం గ్రామంలో జరిగింది. మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన యువ కళాకారుడు ప్రసాద్(22) గత నెల 11న తన మిత్రులతో కలిసి గ్రామ సమీపంలోనే చిన్న పార్టీ చేసుకున్నాడు. రోడ్డుపక్కనే గల కల్వర్టుపై కూర్చుని తన మిత్రులతో కలిసి మాట్లాడుతూ ఉండే క్రమంలో కల్వర్టు పైనుంచి జారిపడి కాలువలో పడిపోయాడు. దీంతో ప్రసాద్ తలకు, వెన్నుపూసకు తీవ్ర గాయాలయ్యాయి. అతని కుటుంబ సభ్యులు నిజామాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. అప్పటి నుంచి బుధవారం వరకు నిజామాబాద్‌లో చికిత్స నిమిత్తం రెండు ఆపరేషన్లు చేశారు. నిరుపేద కుటుంబంకు చెందిన యువకుడు కావడంతో ఆర్థిక స్థోమత కారణంగా అక్కడి నుంచి నిర్మల్‌కు తీసుకువచ్చారు. నిర్మల్‌లో చికిత్సపొందుతూ గురువారం రాత్రి 10 గంటలకు తుదిశ్వాస విడిచాడు.

**మంచి డ్యాన్సర్‌గా గుర్తింపు...**



మండల కేంద్రంలోని సహకార జూనియర్, ఎస్‌విజి డిగ్రీ కళాశాలలో ఇంటర్, డిగ్రీ చదివిన ప్రసాద్ నిర్మల్ జిల్లా కేంద్రంలో ధన్‌రాజ్ మాస్టర్ వద్ద నృత్యం నేర్చుకున్నాడు. అనంతరం మండలంలోని పలు పాఠశాలల్లో తమ చదువుకున్న కళాశాలల్లో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో విద్యార్థులకు నృత్యం నేర్పించారు. జిల్లాస్థాయిలో అనేక కార్యక్రమాల్లో పాల్గొని ఉత్తమ డ్యాన్సర్‌గా పలుమార్లు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతులమీదుగా కూడా ప్రశంసలు పొందాడు. గత రెండు సంవత్సరాలుగా నిర్మల్ బతుకమ్మ పాటలకు నృత్య దర్శకత్వం కూడా చేశారు. అనతికాలంలోనే మంచి డ్యాన్సర్‌గా గుర్తింపుపొందాడు. ఇలా అకాల మరణం పొందడంతో ధర్మారం గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే ప్రసాద్ మృతిచెందడంతో మిత్రబృందం అక్కడికి వచ్చి రోదించడంతో అందరినీ కన్నీరు పెట్టించింది. ఇటీవలే ప్రాసద్‌కు వివాహ నిశ్చయం కూడా జరిగి ఎంగేజ్‌మెంట్ కూడా అయింది. త్వరలోనే పెళ్లి ఉండే క్రమంలో మృత్యువాతకు గురయ్యాడు.

## వెల్మల్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి/ ప్రభాతవార్త :*

మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా వెల్మల్ ప్రాథమిక పాఠశాలను జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ దత్తత తీసుకున్న సందర్భంగా శుక్రవారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసి చేపడుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఫ్లోరింగ్, విద్యుత్, వాటరింగ్, తదితర పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాల ఆవరణలో క్రీడాప్రాంగణం ఏర్పాటుచేసి అందులో వాలీబాల్, బాస్కెట్ బాల్, ఫుట్‌బాల్, క్రికెట్ ఏర్పాటు చేయాలని అన్నారు. నిర్ణీత వ్యవధిలోగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అన్ని హంగులతో ఈనెల 24లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఈఈపిఆర్ శంకరయ్య, డిఈపిఆర్ తుకారామ్, తహసిల్దార్ హిమబిందు, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

*నిర్మల్ జిల్లా ప్రతినిధి/ ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వస్తుందని జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ హైదర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ గత 8 రోజుల నుంచి మొత్తం 480 మంది సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. నిర్మల్ ప్రజలు కొత్త ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, సమాజంలో మార్పు రావాలని అన్నారు. గుజరాత్ ఎలక్షన్ తర్వాత ఆమ్ ఆద్మీపార్టీ నేషనల్ పార్టీగా మారడంతో సంతోషం వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణలో కూడా అరవింద్ కేజ్రీవాల్ రాబోయే ఎలక్షన్‌లో 119వ నియోజకవర్గంలో పోటీచేస్తారని చెప్పడం జరిగిందని అన్నారు. 19 ఎంపీ సీట్లను కూడా కైవసం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.రాజు, రాజన్న, ఎండి సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

*బాసర ,ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జిల్లా విద్యాశాఖ ఉన్నత అధికారుల సూచనలకు అనుగుణంగా ఎంఈఓ మైసాజి అధ్యక్షతలో ఘనంగా జరుపుకున్నారు. దివ్యాంగ విద్యార్థులకు పాఠశాలలో ప్రాంగణంలో ఆటల పోటీలను నిర్వహిం చారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. ఆలయ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. దివ్యాంగులను ఆదరించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని ఎంఈఓ మైసాజి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మైసాజి, ఎంపిడిఓ నాగనాథ్, తహసీల్దారన నారాయణ, ఆర్ఐ నారాయణ, పటేల్, బాసర ఎస్ఐ మహేష్, ఎంపిపి సునిత, విశ్వనాథ్ పటేల్, వైస్‌ఎంపిపి నర్సింగ రావు, స్థానిక సర్పంచ్ దయాల లక్ష్మణ్‌రావు, మాజీ సర్పంచ్ మమ్మాయి బి. మమత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఏ లతీఫ్, బాలికల ఉన్నత పాఠశాల పిజి హెచ్‌ఎం గీత , జడ్పిపిఎస్ ఉర్దూ మీడియం పిజిహెచ్‌ఎం, అమర్ నాథ్, ఉపాధ్యాయులు కొక్కుల గంగాధర్ భవిత సెంటర్ ప్రత్యేక ఉపాధ్యాయురాలు స్నేహ,విజయ్, సిఆర్పి మహేష్, నిసార్, ఫాతిమ, ఎం.ఏ వాహిద్ పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త

## నర్సాపూర్(డబ్ల్యు)లో వారసంత ప్రారంభం

*లక్ష్మణచాంద/ ప్రభాతవార్త :*

లక్ష్మణచాంద మండలంలోని నర్సాపూర్(డబ్ల్యు) గ్రామంలో శుక్రవారం విడిసి ఆధ్వర్యంలో వారసంతను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అటవీ అధికారి శర్వానన్ పాల్గొని వారసంతను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీవన్‌రెడ్డి, లక్ష్మణ్, గ్రామస్థులు మల్లేష్, నర్సారెడ్డి, నిర్మల్ ఎఫ్‌డివో గుప్త, ఎఫ్‌ఆర్‌వో అవినాష్, డిఆర్‌వో శంకర్, ఎఫ్‌బివో ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## బాసర అమ్మవారి సన్నిధిలో బీజేపి నాయకుల ప్రత్యేక పూజలు

*బాసర,ప్రభాతవార్త :*

గుజరాత్ రాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో భారీ మెజార్టితో పాటు 156 ఎమ్మెల్యే స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా బాసర సరస్వతి అమ్మవారి సన్నిధిలో బీజేపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపి ఉపాధ్యాడు తాడోల్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మొట్ట మొదటి సారిగా ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏడవ సారి అధికారం చేపట్టడం, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కైవసం చేసుకున్న రికార్డులను బద్దలు కొడుతూ ఏకంగా 156 స్థానాలు కైవం చేసుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో నరేంద్ర మోడి, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ సారథ్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తూ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈకార్యక్రమంలో నిర్మల్ జిల్లా కిసాన్ మోర్చా కోశాదికారి బల్గూరి నర్సింగ్‌రావు, బాసర పట్టణ అధ్యక్షులు జిడ్డు సుభాష్, సీనియర్ నాయకులు గిరిబాబ ,లక్ష్మణ్, పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్ సీటు సాధించిన అభిజ్ఞ

*భైంసా రూరల్,ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటిలో విద్యార్థిని అభిజ్ఞ ఎంబిబిఎస్ సీటు సాధించింది. మండల కేంద్రంలోని దేగాం గ్రామానికి చెందిని సిండే అభిజ్ఞ భైంసాలోని వాసవి ప ఆఠశాలలో 1వ తరగతి నుండి 7వ తగతి వరకు విద్యను అభ్యసించినారు. 8వ తరగతి నుండి ఇంటర్ వరకు నిర్మల్ జిల్లా ఇన్నర్ కాలేజ్‌లో విద్యను అభ్యసించినారు. ఇటీవల నీట్ ఫలితాలలో 2022లో ఆల్ ఇండియా ర్యాంకు 41227 రావడం జరిగింది. ఆమె తండ్రి సిందు విట్టల్ మాట్లాడూ ఆనందం వ్యక్తం చేశారు. తనక ఊతురు ఎంబిబిఎస్ సీటు సాధించి ందుకు అభినందనలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి ఇంకెన్నో ర్యాంకులు వచ్చిన యెడల పై చదువులు కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.



## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి

**భైంసారూరల్,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 76వ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, ఇతరులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టి నియోజకవర్గ అభ్యర్థి సిందే ఆనంద్‌రావు పటేల్ పాల్గొని మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులందరికి పండ్లు పంపిణి చేయడ ంజరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్, ఎన్‌ఎస్‌యూ మైనార్టీ నాయకులు, విశ్వనాథ్, గ్రామ మాజి సర్పంచ్ విట్టల్ రావు పటేల్, మున్సిపల్ మాజీ చైర్మన్ హైమద్, లతీఫ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజూరా శివారులో పులి సంచారం..

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

మండలంలోని రాజూరా శివారులో పులి సంచరిస్తుంది. శుక్రవారం ఉదయం పత్తి తీసే పనులకు వెళ్లిన స్థానికులు పులిని దూరం నుండి చూసి గుర్తించి ఊర్లోకి పరుగులు తీశారు. వెంటనే అటవీశాఖ అధికారుకలు సమాచారం అందించగా అక్కడికి వెళ్లి పాదముద్రలను గుర్తించి పులిగా నిర్ధారించారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ గ్రామ శివారులో వాగు ఉండడంతో నీటి కోసం పులి వచ్చినట్లు ఉందన్నారు. గ్రామస్థులు ఎవరు కూడి రాత్రిపూట అటవీ ప్రాంతాల్లో సంచరించకూడదని తెలిపారు. ప్రస్తుతం పులి భీంపూర్ వైపు వెళ్లినట్లు అటవీ అధికారులు నిర్ధారించారు. రాజూరా గ్రామ ప్రజలతో పాటు సమీప ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చేను పనులకు వెళజ్లన వారికి పులి కన్పిఇంచడంతో భయాభ్రాంతులకు గురికావడంతో పాటు రానున్న రోజుల్లో పనికి వెళ్లడానికి భయపడుతున్నారు. గ్రామస్థులకు అటవీ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు సెక్షన్ అధికారులు సతీష్, రవీందర్, బీట్ అధికారులు రవి, దేవేందర్,పాల్గొన్నారు



## ఆలయ అభివృద్ధికి కృషి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

అయ్యప్ప ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం ఆలయ రహదారిని నేషనల్ హైవే



అధికారులతో పరిశీలించారురు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా ఆలయానికి వచ్చే అప్రోచ్ రహదారి పోయిందని దీంతో రానున్న రోజుల్లో భక్తులు ఇబ్బంది పాడాల్సి వస్తుందన్నారు. దీని స్థానంలో హైవే పక్క నుండి శాశ్వత ప్రాతిపాదికన రహదారి నిర్మించాలని మధ్యలో శాశ్వత ప్రాతిపదికన ఒక కల్వర్టు నిర్మించాల్సి ఉంటుందన్నారు. సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ మల్లేష్, ఆలయ కమిటి అధ్యక్షుడు వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శి వెంకట్ గౌడ్, కోశాధికారి చంద్రమోహన్, నేషన్ హైవే కన్సలెన్సి టీం లీడర్ రమణ రావు, లైజనింగ్ మేనేజర్ రవికుమార్, స్వాములు మోహన్, మహేష్, రవీందర్, విశాల్, ఆశిష్, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

## ఆదివాసిలపై పెట్టిన కేసు కొట్టివేత

**కెరమెరి,ప్రభాతవార్త :**

మండలంలోని చిన్నసాకడ గ్రామస్థులపై నమోదైన కేసును ఆసిఫాబాద్ సివిల్ జూనియర్ జడ్జి కోర్టు శుక్రవారం కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది. ఆదివాసి



ఉద్యమ నిరసనలో భాగంగా 2018 సంవత్సరంలో పోలీసులు వారిపై అభియోగాలు మోపారు. గత నాలుగు సంవత్సరాలుగా కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు న్యాయస్థానంలో న్యాయపరమైన నిర్ణయాన్ని స్వాగతించి ధన్యవాదాలు తెలిపారు. కేసు నమోదైన వారిలో పెందోర్ మోతిరాం(ఎంపిపి),పెందోర్ ఆనంద్‌రావు (ఏఎంసి డైరెక్టర్), పెందోర్ దంబిరావు(గ్రామ పటేల్), పెందోర్ శ్రీనివాస్, సెడ్మకి తుకారం, కుర్సెంగ రాజు, కొహెచడా గుణవంత్ ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ కాగజ్‌నగర్ టౌన్ ఏఈ కమలాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ నెలవారి మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## జిల్లా కేంద్రంలో సులభ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని



హిందూ వాహిని జిల్లా ఉపాద్యాక్షుడు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వివిధ పనుల నిమ్తిం జిల్లాలో నలుమూలల నుండి ప్రతిరోజు వందలాది మంది ప్రజలు వస్తారని, కాని జిల్లా కేంద్రంలో ఎక్క సులాభ్ కాంప్లెక్స్ లేకపోవడంతో మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఏర్పడి నాలుగేళ్ల గడుస్తున్న ఒక సులబ్ కాంప్లెక్స్‌ను నిర్మించకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టి సారించి జిల్లా కేంద్రంలో కనీసం రెండు సులబ్ కాంప్లెక్స్‌లు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, హిందూ వాహిని జిల్లా సభ్యులు గడ్డల కరణ్, సాగర్, శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులు చదవాలి

### ... జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు

**జైనూర్,ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉనత్న చదువులు చదవాలని అప్పుడే ప్రాంతం అభివృద్ధి చెందుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ సంస్థ కనక



యాదవ్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని రాసిమెట్టలో ఉన్న గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నత చదువులు చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నీట్, జేఈఈ పరీక్షల కోసం ఐటీడిఏ పీవో ప్రాజెక్టర్‌తో పాటు పుస్తకాలు అందించారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో ఎంపిపి కుమ్ర భగవంత్‌రావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## చందుర్తి ఇంచార్జి సీఐగా భన్సీలాల్

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి ఇంచార్జి సీఐగా వేములవాడ గ్రామీణ సీఐ భన్సీలాల్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. చందుర్తి సీఐ శ్రీలతపై అవినీతి ఆరోపణలు రావడంతో కరీంనగర్ డీఐజీ కార్యాలయానికి అటాచ్డ్ చేస్తూ జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో భన్సీలాల్‌కు అదనపు బాధ్యతలు అప్పగించగా చందుర్తి సీఐగా బాధ్యతలు చేపట్టారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## అంగవైకల్యం శరీరానికే కాని మనస్సుకు కాదు

### తిర్యాని ఎంఈవో వెంకటేశ్వర స్వామి

**తిర్యాని,ప్రభాతవార్త;**



అంగవైకల్యం శరీరానికే కాని మనస్సుకు కాదని తిర్యాని మండల విద్యాధికారి ఎం వెంకటేశ్వర స్వామి పేర్కొన్నారు. శుక్రవారం తిర్యాని భవిత కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో వెంకటేశ్వర స్వామి ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్బంగా విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎంఈవో మాట్లాడారు. ఆత్మవిశ్వాసంతో ముందుకుళ్తే అంగవైకల్యం ఎక్కడ అడ్డురాకుండా జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ప్రపంచంలో దివ్యాంగులు ఎన్నో అద్భుతాలను సాధించారని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పరిస్థితిని చూసి బాధ పడకుండా వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలన్నారు. దివ్యాంగులైన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దివ్యాంగులను చిన్న చూపు చూడకుండా వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రాము, భవిత కేంద్రం ఐఈఆర్పీలు సుమన్, కుమార్, ఎమ్మార్సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చందుగూడలో అగ్నిప్రమాదం పెంకుటిల్లు దగ్ధం

**తిర్యాని,ప్రభాతవార్త;**

తిర్యాని మండలంలోని దేవాయిగూడ పంచాయితీలోని చందుగూడ గ్రామంలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో ఆత్రం రఘుకు చెందిన పెంకుటిల్లు పూర్తిగ దగ్ధం అయింది. బాధితుల కథనం ప్రకారం శుక్రవారం ఇంట్లో దేవుని గదిలో దీపం పెట్టి ఇంట్లో వారందరూ వ్యవసాయ పనులకు వెళ్ళగా ప్రమాదవశాత్తు ఆ దీపం ఇంటికి అంటుకుని ఇంట్లో నుండి ఒకేసారి మంటలు పెద్ద ఎత్తున చెలరేగడంతో స్థానికులు వచ్చి సహాయ చర్యలు చేపట్టినప్పటికిని లాభం లేకుండా పోయింది. ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో బాధితులు పూర్తి నిర్వాసితులయ్యారు. సుమారు రూ.3లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. ఈ మేరకు తిర్యాని ఇంచార్జి తాహశీల్దార్ రవీందర్, రెవేన్యూ ఆర్ఐ మోహన్‌లు సంఘటన స్థలానికి చేరుకుని పంచానామా నిర్వహించి తక్షిణ సహాయం క్రింద 50కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. కాగా అగ్ని ప్రమాదంలో పూర్తి నిర్వాసితులమైన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ గిరిజన మోర్చా అధికార ప్రతినిధి సాకాటి దశరథ్, బీజేపీ పార్టీ మండల శాఖ నాయకులు తలమడుగు తహసీల్దార్‌కి రైతులపై జరుగుతున్న మోసల పట్ల వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లగా ఆ కార్యాలయంలో మధ్యాహ్నం ఒంటి గంట అవుతున్న ఒక్క అధికారి కూడా లేక పోవడంతో బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఒక్క అధికారి లేకపోవడం చాలా బాధాకరమని రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి సాకేటి దశరథ్ పేర్కొన్నారు. అధికారులు ఎవరూ లేక పోవడంతో మమోరండాన్ని తలుపు దగ్గర ఆరు బయటనే పెట్టి వెళ్లిపోవడం జరిగింది.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవాలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :

ఇల్లందకుంట మండలంలోని రైతు వేదిక కార్యాల యంలో శుక్రవారం జేవిఎస్ఎస్ ఎస్జైశ్రీరాం వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్స వాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మండల తహసీల్దార్ టి.మాధవి మాట్లాడుతూ వికలాంగులు ఆత్మవి శ్వాసంతో అన్ని రంగాలలో ముందుండాలని, అధైర్యపడకుండా మీయొక్క టాలెంట్‌ను ఉపయో గించుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. క్యాడర్ సంస్థ రాష్ట్ర వికలాంగుల ఉపాధ్యక్షులు నెరుపాటి రవి మాట్లాడుతూ తెలంగాణ గవర్నమెంట్ వచ్చిన తరువాత పెన్షన్ విషయంలో వికలాంగులకు కుటుంబంలో సమాజంలో గౌరవం పెరిగిందన్నారు. అదేవిధంగా రూ.3000 పెన్షన్‌ను రూ.6000లకు పెంచాలని, అలాగే వికలాంగులు వికలాంగులు పెళ్ళిచేసుకుంటే 3 లక్షల రూపా యల మ్యారేజ్ అవార్డ్ ఇవ్వాలని, అంతేకాకుండా



ప్రతీ వికలాంగుల కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్, ఇంటి స్థలం ఉన్న వికలాంగుల కుటుంబానికి 3 లక్షల రూపాయలు కేటా యించాలని, రాజకీయాలలో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని, నాయిబ్రా హ్మణులకు, రజకులకు ఉచిత విద్యుత్‌ను అందించినట్టుగా వికలాంగుల కుటుంబాలకు కూడా ఉచిత విద్యుత్‌ను ఇప్పించాలని, రైతు భీమాలాగనే భూమిలేని వికలాంగుల కుటుంబాలకు 5 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని, దళితబంధు మాదిరి గానే వికలాంగులబంధు ఇవ్వాలని, 50% పైబడిన వికలాం గులకు బ్యాటరీ సైకిల్ ఇప్పించాలని, 60 % పైబడిని వికలాంగులకు స్కూటీలు ఇప్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జైశ్రీరాం వికలాంగుల సంఘం అధ్యక్షులు గౌడ రమేష్ మాట్లాడుతూ మండలాలు వేరైన క్రమంలో ఇల్లందకుంట మండలంలో జైశ్రీరాం కమిటి వికలాంగుల సంఘం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, గ్రామాల వారిగా గ్రామ కమిటీలు, మండలాల వారిగా మండల కమిటీలను ఏర్పాటు చేసి విక లాంగుల ఐక్యతతో తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మార్పెల్లి రాజయ్య, ప్రచార కార్యదర్శి మొగిళిపాక రవీందర్, కోశాధికారి బొద్దుల ధర్మేందర్, జమ్మికుంట మండల అధ్యక్షులు శనిగల రమేష్, కోశాధికారి ముత్యాల రంగయ్య, సభ్యులు తిప్పరవేణి సమ్మయ్య, అంధుల విభాగం అధ్యక్షులు రామంచ రవీందర్, వివిధ గ్రామాల వికలాంగులు పాల్గొన్నారు.

# వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్లకు గెజిటెడ్ హోదా

### కల్పించాలని సిఎం కెసిఆర్‌కు వినతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పశువైద్య శాఖ,పశుసంవర్ధక శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్నటువంటి 211 మంది గెజిటెడ్ హోదా కల్పించాలని తెలంగాణ నాన్-గెజిటెడ్ వెటర్నియన్స్ అసోసియేషన్ రాష్ట్ర సంఘం అనుమతి మేరకు జగిత్యాల జిల్లా అధ్యక్షులు కందుకూరి పూర్ణచందర్,కార్యదర్శి నాగేంధర్‌రెడ్డిలు,ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జగిత్యాల పర్యటన భాగంగా ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి గొర్రెల పంపిణీ కార్యక్రమాలు గొర్రెలకు వ్యాక్సినేషన్ గాలికుంటు నివారణ టీకాలు అమ్మతల్లి టీకాలు ఇతరత్రా వ్యాధుల నివారణ భాగంగా నిరంతరం 24



గంటలు పనిచేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా యాదవులకు పంపిణీ చేసినటువంటి గొర్రెలను నిరంతరం కాపాడుతూ గొర్రెలు పెరగడానికి కృషి చేస్తూ గొర్రెలపై ఆధారపడిన యాదవులకు సూచనలు అందజేస్తూ మందులు వ్యాక్సినేషన్ల అందజేస్తున్నాం,పశువులను వాటి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పాల దిగుబడులు ముందుండి రైతులకు లాభసాటిగా మేలు చేస్తూ నిరంతరం కృషి చేస్తూ ప్రభుత్వం సరఫరా చేసినటువంటి సబ్సిడీ పశుగ్రాస విత్తనాలు రైతులకు అందజేస్తూ పశువులకు గొర్రెలకు పశుగ్రాస కొరత ఏర్పడకుండా నిరంతరం సేవలంది స్తున్నామన్నారు. పశువైద్య శాఖలో పనిచేస్తున్న వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్లు ఎన్నో సంవత్స రాలుగా గెజిటెడ్ స్కేల్ 43480 -118230 పొందుతున్నటప్పటికి హోదా రాకపోవడంతో మనోవేదన చెందుతున్నారు.ఇటీవల నూతన పిఆర్సీ 2022 ద్వారా జీవో నెంబర్ 146 ప్రకారం గెజిటెడ్ పోస్టులో భాగంగా మల్టీజోన్ పోస్టుగా నియామకం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వంపై ఇలాంటి ఫైనాన్షియాల్ బార్డర్ పడదని స్టేటస్‌కు అనుకూలంగా ఉన్న వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్లకు గెజిటెడ్ హోదా కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

### బిఎస్పి నాయకుడిపై దాడికి

# నిరసనగా నేడు ర్యాలీ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బహుజన సమాజ్ పారీ నాయకుడిపై జరిగిన దాడికి నిరసనగా పట్టణంలో నేడు ర్యాలీ నిర్వహించనున్నట్లు బిఎస్పి జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండల బిఎస్పి నాయకుడు బొబ్బిలి గోపిపై కొందరు టిఆర్ఎస్ నాయకులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారాని అట్టి నిందితులను వెంటనే ఆరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న ర్యాలీలో బహుజనవాదులు, మేధావులు, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు బత్తుల లక్ష్మణ్, గోరుమంతుల ( పభాకర్, తెడ్డు శేఖర్ సంజీవ్, కిషోర్, నర్సయ్య, నరేష్, బామ్‌సేఫ్ నాయకులు రాజేష్, శ్రీధర్, శోబన్,

### ఘనంగా సోనియాగాంధీ

# జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ పుట్టినరోజును పురస్కరించుకుని పట్టణంలోని కా ంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుక్రవారం సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లూరి మహేంధర్, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ఆఫీజ్, దుర్గం శేఖర్, జెట్టి లక్ష్మణ్, బెజ్జారపు శ్రీనివాస్, అందె మారుతి, కంబ సురేష్, ముఖీమ్, జబ్బర్, షకీల్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

**రక్తదానం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు...**

కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ పుట్టినరోజును పురస్కరించుకుని పట్టణానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు బెజ్జారపు శ్రీనివాస్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదానం చేశారు. సోనియాగాంధీ మరిన్ని పుట్టినరోజులు జరుపుకుని ఆయూరారోగ్యాలతో జీవించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త.

నేడు ముత్తారం మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్ కో ఎఇ ఇ.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని లక్కారం, ఖమ్మంపల్లి విద్యుత్ కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల ఈ విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, మరమ్మత్తుల దృష్ట్యా ఈ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తిగా చేశారు.

## సమస్య పరిష్కరించాలని నగర కమీషనర్‌కు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



13వ డివిజన్ విఠల్‌నగర్‌లోని సీనియర్ సిటిజన్ హాల్‌కు చెందిన పార్కు మెయింటెనెన్స్ కోసం ఉన్న పంపు మోటార్ ఇటీవల పాడైన కారణంగా సమస్యను పరిష్కరించాలని నగర కమీషనర్ బి.సుమన్ రావుకు కార్పొరేటర్ రాకం లత దామోదర్ శుక్రవారం వినతి పత్రాన్ని సమ ర్పించారు. వెంటనే స్పందించిన కమీషనర్ ఎలక్ట్రీషన్‌ను పంపించారు. పంపు మ ఓటార్ రిపేర్ అయ్యేంత వరకు ట్యాంకర్‌తో వాటర్ స్ప్రే చేయించాలని సిబ్బందికి కమీషనర్ ఆదేశాలు జారీ చేసినట్లు కార్పొరేటర్ తెలిపారు. వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించినందుకు కమీషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వినతి అందించిన వారిలో డివిజన్ అభివృద్ధి కమిటీ సభ్యులు రెంటాల రవీందర్, బొజ్జ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సర్ధార్ రవీందర్ సింగ్ కు శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ సర్ధార్ రవీందర్ సింగ్‌ను జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన రవీందర్ సింగ్‌కు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసిన నాయకులను రాబోయే రోజుల్లో మరికొన్ని పదవులు వస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో కరీంనగర్ జిల్లాను ముందుండి నడిపించి జిల్లాను ఆదర్శంగా చేసిన ఘనత కరీంనగర్ జిల్లా వాసులకే దక్కిందని గుర్తు చేశారు. చైర్మన్ పదవికి అన్ని రకాల అర్హుడిగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మైస రవీందర్, సముద్రాల కుమార్, జె. శ్రీనివాస్, దొడ్డే శివ కృష్ణ, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై బండి సంజయ్ అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదు

### -టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కోరుట్ల నియోజకవర్గంలో ప్రజా సంగ్రామ యాత్రలు చేస్తూ అభివృద్ధిపై అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదని టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండలంలోని రాఘవపేట గ్రామంలో ఆయన మాట్లాడుతూ కోరుట ్ల నియోజకవర్గంలో అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గ్రామ గ్రామాన నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళను నిర్మించి పంపిణీ చేశారాని, నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేకే అనుచిత వాఖ్యలు బండి సంజయ్ చేశాడాని ఇట్టి విషయమై బహిరంగ చర్చకు వస్తే అభివృద్ధిని చూపిస్తానని బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షుడు దేశెట్టి నాగేష్, మాజీ సింగిల్ చైర్మెన్ గురిజెల లక్ష్మినారాయణ, వైస్‌చైర్మెన్ రాజేంధర్ నాయకులు సొన్న మినయ్య, గంగాధర్, భూమేష్, నర్సయ్య, మనోజ్, హరీష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పించేస్థాయికి ఎదగాలి

- రెండో విడత నిధులు త్వరలో మంజూరు - కలెక్టర్ ఆర్‌వి కర్ణన్

**హుజూరాబాద్, ప్రభాతవార్త:** దళిత బంధు పథకం ద్వారా నెలకొల్పిన యూనిట్లతో అర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ లబ్దిదారులకు సూచించారు. శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలో దళిత బంధు పథకం ద్వారా మంజూరైన యూనిట్లను సుహాస్ ఏజెన్సీస్ ఏసియన్ పెయింట్స్, చంద్రకళ స్టీల్ అండ్ ఎంటర్‌ప్రైజేస్, పోచయ్య హోటల్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా యూనిట్ల అభివృద్ధి, లాభాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దళిత బంధు యూనిట్లను మరింత అభివృద్ధి చేయడంతో పాటు మరి కొందరికి ఉపాధి కల్పించేలా ఎదగాలన్నారు. మొదటి దశలో యూనిట్లను మంజూరు చేసేందుకు సగం డబ్బులు ఇచ్చామని, మిగిలిన మొత్తం డబ్బులను మంజూరు చేయాలని ఎస్సీ కార్పోరేషన్ ఈడిని కలెక్టర్ అదేశించారు. సుహాస్ ఏజెన్సీస్ లబ్దిదారునికి పెయింట్స్ అమ్మడంతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, కార్యాలయాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పెయింటింగ్స్ వేసి ఆదాయం పొంది అర్థికంగా బలోపేతం కావాలన్నారు. పోచయ్య హోటల్‌లో టిఫిన్స్, ఫాస్ట్‌ఫుడ్ అమ్మడంతో పాటు క్యాటరింగ్ చేసి అధిక లాభాలు



పొందాలన్నారు. లబ్దిదారులు స్వయంకృసితో యూనిట్లను అభివృద్ది కోసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్డీవో హరిసింగ్, ఎస్సీ కార్పోరేషన్ ప్రత్యేకాధికారి సురేష్, ఈడి నాగార్జున, హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేహధారుడ్యా పరీక్షల్లో 304 మందికి అర్హత

- పోలీస్ కమిషనర్ సత్యనారాయణ



**కరీంనగర్ క్రైం,ప్రభాతవార్త:** ఎస్ఐ,కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపిక కోసం కొనసాగుతున్న శారీరక సామర్థ్య,దేహధారుడ్యా పరీక్షలు రెండవ రోజు ప్రశాంతంగా కొనసాగినట్లు పోలీస్ కమీషనర్ వి.సత్యనారాయణ తెలిపారు.శుక్రవారం కరీంనగర్ బైపాస్ రోడ్డు లోని సిటి పోలీస్ శిక్షణ కేంద్రంలో రెండవ రోజు నిర్వహించిన ఎస్ఐ,కానిస్టేబుల్ అభ్యర్థుల శారీర సామర్థ్య,దేహధారుడ్యా పరీక్షల్లో 304 మంది అర్హత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.801 మంది అభ్యర్థులు హాజరు కావల్సి ఉండగా 605 మంది హాజరయ్యారని,అందులో 301 మంది అర్హత సాధించలేదని,94 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.మరో 102 మంది అభ్యర్థులు అనారోగ్య కారణాలను చూపుతూ వైద్య దృవీకరణ పత్రాలు సమర్పించారని,వైద్యుల పరిశీలన అనంతరం మాత్రమే వీరికి ఇతర తేదిల్లో హాజరయ్యేందకు అనుమతిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి చంద్రమోహన్, ఏసిపిలు విజయ సారధి, ప్రతాప్, మదాన్‌లాల్, సత్యనారాయణ, ఇతర పోలీస్ సిబ్బంది,వైద్యా అధికారులు పాల్గొన్నారు.



# ప్రపంచ గతిని మార్చింది సైన్ : జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రపంచ గతిని మార్చింది సైన్స్ మాత్రమే అని జిల్లా రాహుల్ హెగ్డే అన్నారు..శుక్రవారం రంగినేని ట్రస్ట్‌లో జనవిజ్ఞాన వేదిక అధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చెకుముఖి సైన్స్ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుంచి శాస్త్రీయ జ్ఞానాన్ని అలవర్చుకున్నప్పుడే భవిష్యత్తులో గొప్పవారు అవుతరని అన్నారు. నేడు సమాజం ఎంతో పూర్వంగా చెందినప్పటికి శాస్త్రీయ జ్ఞానం లోపించడం



మూలన మూడనమ్మకాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులు మొబైల్స్ ఫోన్స్‌లు వాడకం విపరీతంగా పెరిగిందన్నారు.సామాజిక మాద్యమాల ఉచ్చులో చిక్కుకొట్టున్నారు. వైరల్ అయ్యే తప్పుడు సమాచారంతో తప్పుడు మార్గల్లో వెళ్లడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో సిసిఎంబి మాజి డైరెక్టర్ మోహన్ రావు, అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పి విశ్వ ప్రసాద్, సిఐ అనిల్‌కుమార్, ఉపేందర్,మోగిలి, వెంకటేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, ట్రస్ట్ వ్యవస్థాపకుడు మోహన్,బాల సాహితివేత్త పత్తిపాక మోహన్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కోయ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, వరప్రసాద్, జిల్లా అధ్యక్షుడు అంజనేయిలు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, మార్వడి గంగరాజు పాల్గొన్నారు.

# బాలనేరస్థులను జువైనల్ జస్టిస్ బోర్డు ముందుంచాలి

**కరీంనగర్ క్రైం,ప్రభాతవార్త:** సమాజంలో జరిగే పలు సంఘటనల్లో నేరస్థులుగా నిలిచే పిల్లలను,జువైనల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరచాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.సుజయ్ తెలిపారు.శుక్రవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని మీడియోషన్ కేంద్రంలో పోలీస్,డిడబ్ల్యుఓ,లాయర్లలతో స్పెషల్ జువైనల్ పై శిక్షణ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.సుజయ్ మాట్లాడుతూ,పోలీసులు బాల నేరస్థులుగా గుర్తించిన వారిని వెంటనే జువైనల్ జస్టిస్ బోర్డు (జెజెబి) ముందు హాజరుపరచాలని పేర్కొన్నారు.పిల్లల్లో నేరప్రవృత్తిని అలవరుచుకోవడంతో పాటు యాచకులుగా,బాల కార్మికులుగా మారడానికి గల కారణాలు తెలుసుకోవాలన్నారు.వారి ఆర్థిక,సామాజిక స్థితిగతులను గురించి చైల్డ్ వెల్ఫేర్ కమిటి (సి.డబ్ల్యూ.సి)కి తెలియజేయాలని పేర్కోన్నారు.బాల నేరస్థులుగా రుజువైన పిల్లలను జువైనల్ హోంకు తరలించడంతో




పాటు,వారు మరోసారి నేరాల వైపు మొగ్గుచూపకుండ ప్రోబేషనరీ అధికారి సమక్షంలో విద్యతో పాటు మంచి అలవాట్లను పెంపొందించుకునేలా అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ సబిత,న్యాయశాఖ అధికారులు,పోలీసులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇళ్లల్లో మౌళిక వసతుల కల్పన పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** డబుల్ బెడ్ రూం ఇళ్లలో అన్ని మౌలిక వసతులు కల్పించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అంతర్గాం మండల కేంద్రంలో, రామగుండం మండలం మేడిపల్లి గ్రామంలోని డబుల్ బెడ్ రూం పనులను, పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ అంతర్గాం మండలంలో పర్యటించి డబుల్ బెడ్ రూం నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 60 రెండు పడక గదుల గృమాల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ఇళ్లలో లబ్ధిదారులకు ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించాలని, మౌళిక వసతులు అయిన విద్యుత్, ఇంటర్నల్ రోడ్డు సౌకర్యం, డ్రైనేజ్, నీటి సౌకర్యం వసతులను కల్పించి సంక్రాంతి లోగా మొత్తం పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే విధంగా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఆర్‌అండ్‌బి నర్సింహచారి, డిఇ ఇమానుద్దీన్ జాఫర్, రామగుండం మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, తహాశీల్దారులు వేణుగోపాల్, జాహెద్ పాషా, ఎగ్జిక్యూటీవ్ ఏజెన్సీ అధికారులున్నారు.



# అవినీతి ఆరోపణలతో చందుర్తి సీఐపై వేటు

- కరీంనగర్ డీఐజీకి అటాచ్డ్



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న శ్రీలత మొదటి నుంచి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ ఎట్టకేలకు కరీంనగర్ డీఐజీ కార్యాలయానికి అటాచ్డ్‌గా వేశారు. సీఐ శ్రీలత గతంలో బోయినపల్లి ఎస్ఐగా పనిచేసినప్పుడు కూడా వివాదంలో ఇరుక్కున్నారు. అలాగే కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తూ బాధితుల నుండి డబ్బులు తీసుకున్న వ్యవహారంలో సస్పెన్షకు గురయ్యారు. చందుర్తి సిఐగా రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న శ్రీలత ఇక్కడ పోస్టింగ్ పొందిన నుండి అవినీతి ఆరోపణలతో పాటు వివాదాస్పదురాలుగా మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. సర్కిల్ కార్యాలయంలో భూపంచాయతీలు, సివిల్ వివాదాల్లో తలదూర్చి పెద్ద ఎత్తున డబ్బులు సంపాదించినట్లు ఆరోపణలు వచ్చాయి. మల్యాల గ్రామంలో గంజాయి వ్యవహారంలో ఓ యువకుడిని తీవ్రంగా చితకబాదినట్లు ఆరోపణలు ఉండగా ఈ వ్యవహారం ఉన్నతాధికారి దృష్టికి వెళ్లింది. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వేటు వేసినట్లు తెలిసింది. అలాగే మండల కేంద్రంలో ఓ ఇంట్లో వివాహేతర సంబంధం కొనసాగుతున్నట్లు సమాచారం అందడంతో కేసు కాకుండా డబ్బులు వసూలు చేసినట్లు ప్రచారం జరిగింది. అలాగే మల్లారం, మామిడిపల్లి నుండి పెద్ద ఎత్తున ఇసుక వ్యాపారం జరుగగా ఇసుక స్మగ్లర్ల నుండి నెలవారి మామూలు తీసుకున్నట్లు తెలిసింది. సర్కిల్ పరిధిలో పలు పోలీస్ స్టేషన్‌లలో వచ్చిన ఫిర్యాదులను తనకే తెలపాలని హుకుం జారీ చేయడంతో కేసులన్నీ సర్కిల్‌కే చేరాయి. ఇక్కడే సెటిల్మెంట్ జరిగేవి. రుద్రంగి మండల కేంద్రంలో జూన్ 16న భూవివాదంలో నేవూరి నర్సయ్య హత్యకు గురికాగా హత్య కేసులో నిందితుడికే వత్తాసు పలికినట్లు బాధితులు రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను ముట్టడించి సీఐని నిలదీశారు. దీంతో పోలీసు ఉన్నతాధికారులు వారం రోజుల పాటు సీఐని విధులకు దూరంగా ఉంచారు. బదిలీ వేటు వేసేందుకు ఉన్నతాధికారులు ప్రయత్నించగా అధికార పార్టీ నాయకుల పైరవీలతో మళ్లీ ఇక్కడే పోస్టింగ్ పొందారు. అప్పటినుండి అవినీతి ఆరోపణలు రావడంతో పోలీసు ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి సీఐని కరీంనగర్ కమిషనరేట్‌కు - డీఐజీకి అటాచ్డ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వేములవాడ గ్రామీణ సీఐ భన్సీలాల్‌కు చందుర్తి సర్కిల్ అదనపు బాధ్యతలు అప్పగించారు. ఏది ఏమైనా అవినీతి ఆరోపణలతో సీఐపై వేటు పడింది.